జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | మంగళవారం 28 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక :94 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### ఇంధన రంగంలో పరిశోధనకు
# ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ



- ఈవీ వాహనాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- విద్యుత్ కొనుగోలు ఛార్జీలను యూనిట్‌కు రూ.4.60కు తగ్గించేలా ప్రణాళికలు
- రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యం
- విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష


**అమరావతి**

ప్రజా ప్రయోజనాల కోసమే సంస్కరణలు తెస్తున్నామని ఆ సంస్కరణల అమలు కోసం టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే అంశంపై నిరంతరం అధ్యయనం, జరుగుతూనే ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ శాఖ పై సీఎం చంద్రబాబు సమీక్షించారు. వేసవిలో విద్యుత్ సరఫరా, 2026--27 ఏడాదిలో పవర్ ప్రొక్యూర్మెంట్ ప్లాన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించారు. వేసవిలో - మిగతా3లో

## రైతులు, యువత, స్టార్టప్‌లకు చాలా మేలు

- భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో ఇరుదేశాల అభివృద్ధి మరింత వేగవంతం
- "భారత్-న్యూజిలాండ్ భాగస్వామ్యంలో ఈ రోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది : ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

2





## బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఈనెల 29న రెండో విడతలో భాగంగా 142 స్థానాలకు పోలింగ్

2

## ఎంత ఎదిగినా మూలాలు మరవొద్దు



- ఏయూ భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లు సాధించాలి
- ఘనంగా ఏయూ వందేళ్ల ఉత్సవాలు
- ఏయూలో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారన్న ఉపరాష్ట్రపతి
- యువత కృషితోనే వికసిత్ భారత్ సాధ్యమని వెల్లడి

**అమరావతి**

ఏయూ భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లు సాధించాలని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. ఏయూలో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారని ఉపరాష్ట్రపతి వివరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ వందేళ్ల ప్రయాణంలో ఏయూ సమాజానికి ఎంతో సేవ చేసిందన్నారు. అనేకమంది ఏయూ విద్యార్థులు దేశ రాజకీయాల్లో రాణించారని గుర్తు చేశారు. సీవీ రామన్ ఇక్కణ్నుంచి వెళ్లి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త అయ్యారని - మిగతా3లో

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం



- ప్రమాణస్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ప్రమాణ స్వీకారానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు





## సాగర నగరం సరికొత్త అధ్యాయం

- విశాఖ 'గూగుల్ డేటా సెంటర్'కు శంకుస్థాపన
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేతుల మీదుగా కార్యక్రమం
- ఈ ప్రాజెక్టుతో గ్లోబల్ మ్యాప్‌పై విశాఖకు ప్రత్యేక స్థానం

**విశాఖపట్నం**

విశాఖపట్నం ఆసియా సాంకేతిక భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక కీలక కేంద్రంగా వేగంగా రూపుదిద్దుకుంటోంది. గూగుల్ ఏర్పాటు చేస్తున్న భారీ ఏఐ డేటా సెంటర్‌తో ఈ "సాగర నగరం" ప్రపంచ పటంలో ఒక విశిష్ట స్థానాన్ని దక్కించుకోవడానికి సిద్ధంగా ఉంది. రూ.లక్షల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు దేశ సాంకేతిక రంగానికి ఒక సరికొత్త దిశను నిర్దేశించనుంది. రేపు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేతుల మీదుగా జరగనున్న శంకుస్థాపన కార్యక్రమంతో విశాఖపట్నం ఒక ఏఐ - మిగతా3లో

### బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే
# కఠిన చర్యలు



- పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్న సీఎం
- సమస్య పరిష్కారానికి ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని వెల్లడి
- అంతేకాకుండా స్వయంగా కలెక్టర్లు, ఎస్పీల పర్యవేక్షణలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయిల్ సరఫరా జరిగేలా చూడాలని
- ప్రతి మూడు గంటలకు నివేదిక ఇవ్వాలని ఆదేశం

**అమరావతి**


పెట్రోల్, డీజిల్ విక్రయాల్లో బ్లాక్ మార్కెట్, కృత్రిమ కొరత సృష్టించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్?లో సీఎం సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రోజు సాయంత్రానికి మెజారిటీ ప్రాంతాల్లో సాధారణ స్థితి ఏర్పడుతుందని అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో పరిస్థితులపై ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించి ప్రతీ 3 గంటలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. మీడియా, సోషల్ మీడియాలో వస్తోన్న కథనాలు, క్షేత్రస్థాయి సమాచారం ఆధారంగా అధికారులు స్పందించాలని వివరించారు. అంతేకాకుండా పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సివిల్ సప్లై ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులతో - మిగతా3లో



## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాల ఏర్పాటు

- అమిత్ షా పర్యటన వేళ ఆమోదం
- కొత్తగా నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్, జన్‌స్కర్, ద్రాస్ జిల్లాలు ఏర్పాటు
- లద్దాఖ్‌లో మొత్తం జిల్లాల సంఖ్య రెండు నుంచి ఏడుకు పెరుగుదల

2



## బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీలు

- రాజ్యసభ ఛైర్మన్ పచ్చజెండా
- 113కి చేరిన కమలదళ బలం
- రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ కీలక నిర్ణయం
- బీజేపీలో ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి అనుమతి

2

# రైతులు, యువత, స్టార్టప్‌లకు చాలా మేలు

భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్-న్యూజిలాండ్ సంబంధాల్లో ఇదో గొప్ప రోజు అని, ఇది ఇరుదేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని అన్నారు. "భారత్-న్యూజిలాండ్ భాగస్వామ్యంలో ఈ రోజు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మన రెండు దేశాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది. ఇది మన మధ్య ఉన్న నమ్మకాన్ని, ఉమ్మడి విలువలను, ఆశయాలను ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం వల్ల మన రైతులు, యువత, మహిళలు, ఎంఎస్ఎంఈలు, చేతివృత్తులవారు, స్టార్టప్‌లు, విద్యార్థులు, ఆవిష్కర్తలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఇది అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుంది. సరికొత్త అవకాశాలను సృష్టిస్తుంది. వివిధ రంగాల్లో మన సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తుంది. న్యూజిలాండ్ పెట్టనున్న 20 బిలియన్ డాలర్ల (రూ.1.6 లక్షల కోట్లు) పెట్టుబడితో మన వ్యవసాయం, తయారీ, టెక్నాలజీ రంగాలకు మేలు జరుగుతుంది. ఇది ఇరుదేశాలకు మరింత సుసంపన్నమైన, చైతన్యవంతమైన భవిష్యత్‌కు మార్గాన్ని సుగమం చేస్తుంది" అని పేర్కొన్నారు.



**ఇది జెస్ట్ ఆరంభం మాత్రమే!**

మరోవైపు న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ కూడా భారత్?తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. "భారత్, న్యూజిలాండ్ సంబంధాల్లో చరిత్రాత్మకమైన మైలురాయిని చేరుకున్నాం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇవాళ ఇరుదేశాలు సంతకాలు చేశాయి. కేవలం 13 నెలల క్రితమే నేను భారత్? పర్యటనకు వెళ్లి, ప్రధాని మోదీతో భేటీ అయ్యి, ఈ ఎఫ్?టీఏ గురించి చర్చించాను. ప్రపంచంలోనే అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారత్? ఒకటి. అయితే మన ఇరుదేశాల వాణిజ్య సంబంధాలు ఇంకా ప్రాథమిక స్థాయిలో ఉన్నాయి. అయితే తాజాగా కుదిరిన ఒప్పందం ఇరుదేశాలకు ఒక గొప్ప అవకాశమని నేను, మోదీ గుర్తించాం. గత మార్చి నెలలో నా పర్యటన జరిగినప్పటి నుంచి మంత్రులు పీయూశ్? గోయెల్?, టాడ్? మెక్?క్లే, అలాగే వారి అధికారుల బృందం ఈ ఒప్పందం కోసం అవిశ్రాంతంగా శ్రమించారు. ఈ కఠోర శ్రమ ఫలితంగానే ఇరుదేశాలకు మేలు చేసే ఈ ఒప్పందం రూపుదిద్దుకుంది. అందుకే దీనిలో భాగస్తులుగా ఉన్న వారందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను.

న్యూజిలాండ్ విషయానికి వస్తే, ఈ ఒప్పందం ప్రపంచంలోనే అత్యంత క్రియాశీలక మార్కెట్లలో ఒకటైన భారత్?కు ద్వారాలు తెరుస్తుంది. వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, అనుసంధానత రంగాల్లో అపూర్వమైన అవకాశాలు సృష్టిస్తుంది. ఇది మా ఎగుమతుల పరిధిని విస్తృతం చేయడమే కాకుండా, రానున్న పదేళ్లలో ఎగుమతుల విలువను రెట్టింపు చేయాలనే మా లక్ష్యానికి తోడ్పడుతుంది. భారత్?లో ఇప్పటికే చాలా ప్రయోజనాలను పొందుతున్న, ఇతర పోటీదారులతో సమానంగా మా ఎగుమతిదారులు పోటీపడడానికి ఇది ఒక సమతుల్యమైన వేదికను కల్పిస్తుంది. ఇక భారతదేశానికి సంబంధించి, ఈ ఒప్పందం వృద్ధి, ఆవిష్కరణ, కొత్త అవకాశాలకు అవకాశం కల్పిస్తుంది. ఇది భారత ఎగుమతి దారులకు మొదటి రోజు నుంచే న్యూజిలాండ్ మార్కెట్లోకి ఎలాంటి సుంకాలు లేకుండా ప్రవేశించే అవకాశాన్ని అందిస్తుంది. అలాగే భారతీయ వినియోగదారులకు మా నాణ్యమైన ఉత్పత్తులు సులభంగా అందుబాటులోకి వస్తాయి. వ్యవసాయ ఉత్పాదకత పెంచేందుకు న్యూజిలాండ్?కు చెందిన ప్రపంచస్థాయి అగ్రి-టెక్?, ఆహార ఉత్పత్తి నైపుణ్యాలను భారత్ వినియోగించుకోవడానికి ఇది కొత్త మార్గాలను సృష్టిస్తుంది. ఈ ఒప్పందం కేవలం ఆర్థిక అంశాల కోసమే కాకుండా, వ్యూహాత్మకంగా కూడా చాలా ముఖ్యమైనది. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న ప్రస్తుత తరుణంలో స్థిరమైన, పారదర్శకమైన, నిబంధనలతో కూడిన వాణిజ్యానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయని ఈ ఒప్పందం స్పష్టం చేస్తోంది. భారత్?-న్యూజిలాండ్ బంధం కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాదు. పెట్టుబడులు, రక్షణ, క్రీడలు, ఆవిష్కరణ వంటి రంగాల్లో కూడా మన సంబంధాలు ఏటా మరింత లోతుగా, పటిష్టంగా మారుతున్నాయి. ఇక న్యూజిలాండ్?లో ఉన్న ప్రవాస భారతీయులు మన రెండు దేశాల మధ్య సంబంధాలకు కేంద్ర బిందువుగా ఉన్నారు. ప్రధాని మోదీ మాటల్లో చెప్పాలంటే, ఈ ప్రవాస భారతీయులు ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఒక సజీవ వారధిగా ఉన్నారు. వ్యాపారం, విజ్ఞానం, విద్య, ఆరోగ్యం, కళలు, క్రీడలు, సామాజిక సేవా రంగాల్లో న్యూజిలాండ్?కు భారత సమాజం అందిస్తున్న సహకారం అపారమైనది. వాస్తవానికి నేడు కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప మైలురాయి అయినప్పటికీ, ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఇరుదేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కావడంపై మేము ఎంతో ఉత్సాహంగా ఉన్నాం" అని ఆయన అన్నారు.

## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాల ఏర్పాటు



కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లో పరిపాలనా సంస్కరణల దిశగా కీలక అడుగు పడింది. ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాల ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమోదం తెలిపారు. వీటి ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌కు ఆమోదం తెలిపినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇదొక చరిత్రాత్మక రోజు అని అభివర్ణించియన ఆయన, ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు లద్దాఖ్‌లో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్, జన్‌స్కర్, ద్రాస్ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో లద్దాఖ్‌లో మొత్తం జిల్లాల సంఖ్య రెండు నుంచి ఏడుకు పెరగనుంది. లేహ్ జిల్లా నుంచి నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్ అనే మూడు జిల్లాలను ఏర్పాటు చేయగా, కార్గిల్ జిల్లా నుంచి జాన్స్కార్, ద్రాస్ అనే రెండు జిల్లాలను ఏర్పాటు చేశారు. విస్తీర్ణం పరంగా అతిపెద్ద కేంద్రపాలిత ప్రాంతమైనప్పటికీ, జనాభాలో రెండో అతి తక్కువ స్థానంలో ఉన్న లద్దాఖ్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం దీని విస్తీర్ణం 86,904 చదరపు కిలోమీటర్లు ఉండగా జనాభా 2.74 లక్షలుగా ఉంది.


పరిపాలన సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినట్లు లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యం పెరగడంతో పాటు వృద్ధి, ఉపాధికి కొత్త మార్గాలు ఏర్పడనున్నాయని సక్సేనా తెలిపారు. ఈ నిర్ణయంతో లద్దాఖ్‌లోని మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. లద్దాఖ్‌లో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, 2024 అగస్టులో వెల్లడించారు. త్వరలోనే హోం మంత్రి అమిత్ షా రెండు రోజుల షటు పర్యటించనున్న నేపథ్యంలో తాజాగా ఆ ఐదు జిల్లాలను ఏర్పాటు చేస్తూ లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదముద్ర వేశారు. "లద్దాఖ్ ప్రజల ఆకాంక్షలను, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్‌ను నెరవేరుస్తూ లద్దాఖ్?లో ఐదు కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను నేను ఆమోదించాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి చెందిన, సంపన్న లద్దాఖ్ దార్శనికతకు అనుగుణంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నాయకత్వంలో 2024 ఆగస్టులోనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆమోదించిన ఈ నిర్ణయం క్షేత్రస్థాయి పాలనను బలోపేతం చేస్తుంది. పరిపాలనను వికేంద్రీకరించి లద్దాఖ్ ప్రజలకు, ముఖ్యంగా మారుమూల, సుదూర ప్రాంతాల వారికి ప్రజా సేవలను వేగంగా అందించేలా చూస్తుంది. కొత్త జిల్లాల ఏర్పాటు, పాలనను పౌరులకు చేరువ చేయడమే కాకుండా, అభివృద్ధి, ఉపాధికి కొత్త మార్గాలను సృష్టిస్తుంది. మనం కలిసికట్టుగా ఉజ్వలమైన, బలమైన, సుసంపన్నమైన భవిష్యత్తు వైపు పయనిస్తున్నాం. ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల లద్దాఖ్?లోని ప్రతి పౌరుడు ప్రయోజనం పొందేలా చూస్తాను."

**రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా జమ్ము కశ్మీర్**

2019 ఆగస్టు 5న అప్పటి జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా జమ్ము కాశ్మీర్, లద్దాఖ్‌గా విభజించింది కేంద్ర ప్రభుత్వం. అదే సమయంలో ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని కూడా రద్దు చేసింది. శాసనసభ లేని కేంద్రపాలిత ప్రాంతంగా లద్దాఖ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనలో ఉంది.

# బీజేపీలోకి ఏడుగురు ఆప్ ఎంపీలు

బీజేపీలోకి ఏడుగురు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీల విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ అధికారికంగా అనుమతించారు. దీంతో పెద్దల సభలో బీజేపీ సంఖ్యాబలం 106 నుంచి 113కు పెరిగింది. ఇక ఇదే సమయంలో రాజ్యసభలో ఆప్ ఎంపీల సంఖ్యాబలం 3కు తగ్గిపోయింది. రాజ్యసభ ఛైర్మన్ తాజా నిర్ణయం అనంతరం విడుదల చేసిన ఒక నోటిఫికేషన్‌లో ఈ వివరాలను ప్రస్తావించారు. రాజ్యసభ అధికారిక వెబ్‌సైట్‌లోనూ బీజేపీ ఎంపీల జాబితాలో ఈ ఏడుగురు ఆప్ ఎంపీల పేర్లను పొందుపరిచారు. బీజేపీలో విలీనమైన ఏడుగురు ఆప్ ఎంపీల్లో రాఘవ్ చడాఢ, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ ఉన్నారు. ఇప్పుడు రాజ్యసభలో మిగిలిన ఆప్ ఎంపీల్లో సంజయ్ సింగ్ (ఢిల్లీ), ఎన్ డీ గుప్తా (ఢిల్లీ), బల్బీర్ సింగ్ సీచేవాల్ (పంజాబ్) ఉన్నారు. బీజేపీలో ఏడుగురు ఆప్ ఎంపీల విలీనాన్ని రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారంటూ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. ఇక నుంచి రాఘవ్ చడాఢ, సందీప్ పాఠక్, అశోక్ కుమార్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలీవాల్, రాజీందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ సభ్యులని ఆయన వెల్లడించారు. ఈ ఏడుగురు ఎంపీలు ఎన్నడూ రాజ్యసభలో దూషణలు చేయలేదన్నారు. క్రమశిక్షణారాహిత్యం, అసమంజస ప్రవర్తనలకు వారు పాల్పడలేదని కిరణ్ రిజిజు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో దేశ నిర్మాణం చేస్తున్న ఎన్‌డీఏ కూటమిలోకి ఆ ఎంపీలకు



స్వాగతం పలుకుతున్నానని ఆయన తెలిపారు. 'తుక్డే తుక్డే ఇండి అలయన్స్'కు ఇక వీడ్కోలు అని వ్యాఖ్యానించారు.

**ఫిరాయింపు ఎంపీలు : ఆప్**

రాఘవ్ చడాఢ సారథ్యంలో ఆప్ ఎంపీలు కలిసి శుక్రవారం రోజే (ఏప్రిల్ 24న) బీజేపీలో చేరారు. తామంతా ఆప్ పార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు వారు వెల్లడించారు. ఏడుగురు ఆప్ ఎంపీలతో కూడిన తమ వర్గాన్ని బీజేపీలో విలీనం చేయాలని అదే రోజున రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు వినతిపత్రాన్ని అందించారు. రాజ్యసభలోని ఆప్‌నకు చెందిన మొత్తం 10 మంది ఎంపీల్లో మూడింట రెండోవంతు మంది (ఏడుగురు) కలిసికట్టుగా ఉన్నందున ఈ విలీనం రాజ్యాంగపరంగా చెల్లుబాటు అవుతుందని వారు వాదించారు. ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు అనేది తమ ఏడుగురికి వర్తించదని రాజ్యసభ ఛైర్మన్‌కు తెలిపారు.

ఇక తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఏడుగురు ఎంపీల రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆదివారం రోజు రాజ్యసభ ఛైర్మన్‌కు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఒక పిటిషన్‌ను సమర్పించారు. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం ఆ ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఆయన కోరారు. పార్టీ ఫిరాయించే లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల సంఖ్య మూడింట రెండో వంతు ఉన్నా, ఆ సమూహానికి చట్టపరమైన గుర్తింపు దక్కదన్నారు. అయితే ఏడుగురు ఆప్ ఎంపీల విలీన విన్నపానికే రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలపడం గమనార్హం.

**కీలక వ్యాఖ్యలతో రాఘవ్ చడాఢ ఎగ్జిట్**

ఆప్ నుంచి వైదొలిగే వేళ ఎంపీ రాఘవ్ చడాఢ కీలక వ్యాఖ్యలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ తన ఆశయాలు, సూత్రాలు, విలువలు, నైతికత నుంచి దారి తప్పిందని ఆయన ఆరోపించారు. అవినీతి వ్యతిరేక పోరాటాన్ని ఆప్ వదిలేసిందన్నారు. అందుకే తాను బీజేపీలో చేరుతున్నానని చడాఢ వెల్లడించారు. తాను ఇన్నాళ్లూ తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తిని అని ఆయన వ్యాఖ్యానించారు. ఆప్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం తగ్గిందని, కేవలం కొందరి నిర్ణయాలకే ప్రాధాన్యం ఉంటుందని విమర్శించారు. దీనిపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్పందిస్తూ, ఫిరాయించిన ఏడుగురు ఎంపీలను ద్రోహులుగా అభివర్ణించారు. ఆప్‌ను విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పంజాబ్ ప్రజలకు బీజేపీ ద్రోహం చేసిందన్నారు.

## బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఫలితంగా మైకులు మూగబోయాయి. చివరి వరకు ప్రధాన పార్టీలు ప్రచార సభలతో హోరెత్తించాయి. ఎన్నికల హామీలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశాయి. ఈనెల 29న రెండో విడతలో భాగంగా 142 స్థానాలకు పోలింగ్ జరగనుంది. మొత్తం 1448 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో సీఎం మమత బెనర్జీ సహా ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు సువేందు అధికారి ఉన్నారు. వారిద్దరూ భవానీపూర్ నుంచి తలపడుతున్నారు.

## 'బిడ్డను కని ఇప్పుడేమో అత్యాచారమంటూ పిటిషన్, ఇదంతా ఏంటి?'- సహజీవనంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

సహజీవనం విషయంలో సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేనప్పుడు సహజీవన భాగస్వామి నుంచి విడిపోవడం నేరం కాదని స్పష్టం చేసింది. పెళ్లి పేరుతో నమ్మించి తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.వి నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తనకు 18 ఏళ్ల వయసు అప్పుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించాడని, అప్పటికే అతనికి నలుగురు భార్యలున్నా ఆ విషయం దాచిపెట్టాడని బాధితురాలు తెలిపారు. అయితే కోర్టు కేవలం పిటిషనర్ పెట్టిన కేసుపైనే దృష్టి పెడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. వివాహం లేకుండా కలిసి ఉండాలనుకుంటే, అలాంటి సంబంధాల్లో సహజంగానే కొన్ని ముప్పులు ఉంటాయని జస్టిస్ నాగరత్న ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ఏకాభిప్రాయంతో కలిసి ఉండి, బిడ్డను కూడా కన్న తర్వాత ఆ బంధం విచ్ఛిన్నం కాగానే అత్యాచారం వంటి క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. ఆ బంధం వల్ల పుట్టిన బిడ్డ కోసం మాత్రం మహిళ పోషణ ఖర్చులను కోరవచ్చని సూచించింది. ఒకవేళ వివాహం జరిగి ఉంటే, ఆమె హక్కులు మరింత మెరుగ్గా ఉండేవని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఇరుపక్షాలకు సూచించారు. "ఈ కేసు సహజీవన బంధానికి సంబంధించినది. వివాహం కాకుండానే ఆ మహిళ ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పుడు ఆమె దాడి, అత్యాచారం అంటోంది. ఇదంతా ఏంటి? సమ్మతితో ఏర్పడిన బంధం చివరకు దాడిగా ఎలా మారింది? కొన్నేళ్లపాటు కలిసి ఉన్న ఆ మహిళ ఇప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు. పెళ్లి ప్రస్తావన లేకుండా ఏర్పడిన బంధాల్లో ఉన్న సమస్యలు ఇవి" అని న్యాయమూర్తి అభిప్రాయం వ్యక్తంచేశారు. అయితే, పిటిషనర్? తరఫున న్యాయవాది తన వాదనలు వినిపించారు. నిందితుడు ఆ మహిళను కలిసినప్పుడు ఆమె వయసు 18 ఏళు అని పేర్కొన్నారు. అప్పుడు ఆమె ఒక వితంతువని, అతడికి కూడా అప్పటికే పెళ్లి అయిందని తెలియజేశారు. అయితే, ఆ విషయాన్ని దాచిపెట్టి అతడు సంబంధాన్ని కొనసాగించాడని, ఇతర మహిళలను ఇలాగే మోసగించాడని తెలిపారు. అయితే, ఈ వాదనలు విన్న న్యాయమూర్తి, ఆమె పెళ్లి చేసుకోవడానికి బదులుగా కలిసి జీవించడానికి ఎందుకు అంగీకరించారంటూ ప్రశ్నించారు. అలాగే బాధిత మహిళ పరిస్థితిపై సానుభూతి వ్యక్తంచేశారు. ఆ బిడ్డ పోషణ కోసం భరణం కోరవచ్చని ఆయన సూచించారు. వివాహేతర సంబంధాలు ఉండొచ్చు, కానీ అలాంటి బంధాల వల్ల జన్మించిన పిల్లలు వివాహేతర సంతానం కాదని స్పష్టం చేశారు. పెళ్లి జరిగిఉంటే చట్టపరంగా ఆమె పరిస్థితి మెరుగ్గా ఉండేదని వ్యాఖ్యానించారు. ఇరువర్గాలు ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. గతంలోనూ సహజీవన సంబంధాలపై అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వివాహితుడైన పురుషుడు వయోజనురాలైన మహిళతో పరస్పర అంగీకారంతో సహజీవనం చేయడం చట్టప్రకారం నేరం కాదని స్పష్టం చేసింది. ఎలాంటి నేరం జరగనప్పుడు పౌరుల హక్కులను పరిరక్షించే కోర్టు చర్యలకు సామాజిక అభిప్రాయాలు, నైతికత మార్గదర్శకం కావని జస్టిస్ జె.జె. మునీర్, జస్టిస్ తరుణ్ సక్సేనాలతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. తాను ఇష్టపూర్వకంగా, స్వేచ్ఛతోనే ఆ వ్యక్తితో కలిసి జీవిస్తున్నానని ఆ మహిళ పోలీసు సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని సమర్పించినట్లు గుర్తు చేసింది.

# బ్రిటిష్ కాలం నాటి స్కూల్
# 145 ఏళ్లనాటి చరిత్రకు సాక్ష్యం

కొన్ని పురాతన ప్రదేశాలు, భవనాలు కేవలం ఒక ప్రసిద్ధ కట్టడంలా మిగలి ఉండవు. అవి తమలో ఎంతో గొప్ప చరిత్ర, విశిష్టతను దాచి ఉంచుకుంటాయి. సరిగ్గా అలాంటిదే ఉత్తర్?ప్రదేశ్‌లో ఉన్న ఓ పూర్వ మాధ్యమిక విద్యాలయం కూడా. బ్రిటిష్ పాలన కాలంలో స్థాపించిన ఆ పాఠశాల, ఒకటిన్నర శతాబ్దానికి పైగా చరిత్రను తనలో నిక్షిప్తం చేసుకుని నేటికీ నిలువెత్తు చరిత్ర పుస్తకంలా నిలిచింది. మరి ఆ పాఠశాల వెనుక ఉన్న చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

**1883లో మొదలైన తరగతులు**

గాజియాబాద్‌లోని ఈ పాఠశాలను 1881లో స్థాపించారు. అయితే అంతక ముందు ఇది బ్రిటిష్ అధికారులకు అతిథి గృహంగా ఉండేది. ఈ స్కూల్? తొలుత 'టౌన్ స్కూల్' పేరుతో ప్రసిద్ధి చెందింది. 1883లో ఇందులో అధికారిక తరగతులు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ఈ సంస్థ విద్యా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకోవడం ప్రారంభించింది. ప్రస్తుతం దీనిని 'పూర్వ మాధ్యమిక విద్యాలయ్ రైట్‌గంజ్, నగర్ క్షేత్ర, గాజియాబాద్'గా పిలుస్తున్నారు.

**వివిధ ప్రాంతాల విద్యార్థులకు ఏకైక కేంద్రం**

పాఠశాల ప్రారంభమైనప్పుడు గాజియాబాద్ మేరఠ్? జిల్లాకు చెందిన ఒక మండలం మాత్రమే. దాదరీ, ధౌలానా, మోదీనగర్‌లోనీ తదితర ప్రాంతాల నుంచి పిల్లలు ఇక్కడికి వచ్చి చదువుకునేవారు. ఆ కాలంలో విద్యాసౌకర్యాలు పరిమితంగా ఉండడంతో, వెయ్యికి పైగా విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకోవడం విశేషంగా నిలిచింది. అలాగే ఈ స్కూల్లో చదివిన విద్యార్థులు ప్రస్తుతం వివిధ రంగాలలో స్థిరపడ్డారు.

**విద్యార్థులకు వసతి సౌకర్యం**

బ్రిటిష్ పాలకులు నిర్మించిన ఈ పాఠశాలలో విద్యార్థుల కోసం వసతి గృహం కూడా ఉండేది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు అక్కడే నివసిస్తూ చదువుకునేవారు. మొత్తం నాలుగు భవనాలతో ఈ విద్యాసంస్థను నిర్మించారు. వాటిలో రెండు భవనాల్లో తరగతులు నిర్వహించగా, ఒకటి హాస్టల్‌గా, మరొకటి ప్రధానోపాధ్యాయుడి నివాసంగా ఉపయోగించేవారు. ఈ నిర్మాణంతో ఆ కాలంలో కూడా విద్యను ఒక క్రమపద్ధతి, క్రమశిక్షణతో నిర్వహించేవారని స్పష్టంగా తెలియజేస్తుంది.

**ఎండాకాలంలోనూ చల్లగా ఉండేలా**

బ్రిటిష్ కాలం నాటి ఈ భవనం నిర్మాణ శైలి ఓ ప్రత్యాక ఆకర్షణగా నిలుస్తోంది. ఎందుకంటే ప్రతి తరగతి గదిని వేసవిలో కూడా చల్లగా ఉంచేలా రూపొందించారు. అలా చల్లగా ఉండేందుకు పైభాగం, దిగువ భాగంలో స్కైలైట్? నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. దాని వల్ల సహజ వెంటిలేషన్? ఉంటుంది. దాంతో ఫ్యాన్‌లు, కూలర్లు లేకున్నా గదుల్లో చల్లదనం నిలుస్తుంది. నేటికీ ఈ పాత తరగతి గదుల్లోకి అడుగుపెడితే వేసవిలోనూ ఆహ్లాదకరమైన చల్లదనం అనుభూతి చెందవచ్చు.

**ఉర్దూలో నమోదైన విద్యార్థుల రికార్డులు**

ఈ స్కూల్ పాత రిజిస్టర్లలో విద్యార్థుల వివరాలు ఉర్దూ భాషలో నమోదు చేశారు. ఈ రికార్డులు పాఠశాల చరిత్రను సజీవంగా నిలుపుతున్నాయి. 1998 నుంచి 2012 వరకు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన జగదీశ్ శరణ్ శర్మ, ఈ పాత రికార్డ్స్?ను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలకు గాను రాష్ట్రపతి పురస్కారం కూడా అందుకున్నారు.

**ఇప్పటివరకు 14 మంది ప్రధానోపాధ్యాయులు**

ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు లయీక్ అహ్మద్ కూడా ఈ చారిత్రక వారసత్వాన్ని సంరక్షించేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఈ పాఠశాలలో ఇప్పటివరకు 14 మంది ప్రధానోపాధ్యాయులు సేవలందించారు. వారిలో ప్రతి ఒక్కరూ సంస్థ పురోగతి కోసం కృషి చేశారని చెప్పారు. అలాగే వారి పేర్లన్నీ ప్రధానోపాధ్యాయుడి గదిలో ప్రత్యేకంగా ప్రదర్శించారని అన్నారు.

**బహుభాషా, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా**

పాఠశాల లోపల హిందీ, ఉర్దూ భాషల్లో సైన్‌బోర్డులు ఉంటాయి. అలాగే వెలుపల సంస్కృతంలో శ్లోకాలు కనిపిస్తాయి. ఇది ఈ విద్యాసంస్థ బహుభాషా, బహుసాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ పాఠశాలలో తొలి ప్రవేశం పొందింది 'గోపాల్' అనే విద్యార్థి అని పాత రికార్డులు తెలియజేస్తున్నాయి.

**శిథిలావస్థకు చేరినా మారని వైభవం**

బ్రిటిష్ పాలనలో నిర్మించిన ఈ చారిత్రాత్మక భవనం కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. దాంతో ఈ పాఠశాలను నడపడం ప్రమాదకరంగా మారింది. అలా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 2001లో ప్రభుత్వం కొత్త భవనాన్ని నిర్మించింది. అనంతరం పాఠశాల కార్యకలాపాలను కొత్త భవనానికి మార్చారు. అయినప్పటికీ పాత భవనం నేటికీ నిలిచి తన చారిత్రక వైభవాన్ని గుర్తుచేస్తోంది. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఇప్పటికీ అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి తమ విద్యార్థి దశను గుర్తుచేసుకుంటారు. వారికి ఇది కేవలం ఒక భవనం కాదు, జీవితంలోని అమూల్య జ్ఞాపకాలను మోసుకెళ్తున్న ఓ చారిత్రక నిలయం. ముఖ్యంగా, బ్రిటిష్ కాలం నుంచి నేటివరకు విద్యార్థుల ప్రవేశ రికార్డులు సురక్షితంగా భద్రపరచబడటం ఈ విద్యాసంస్థ ప్రత్యేకతను మరింత పెంచుతోంది.

# జిల్లాలో ఇంధన కొరత లేదు వదంతులు నమ్మొద్దు

## కలెక్టర్ ఎస్పీ సంయుక్త పర్యవేక్షణతో పరిస్థితి పూర్తి అదుపులో

### జిల్లాలో సరిపడా నిల్వలు మరో మూడు, నాలుగు రోజులకు సరిపడే ఇంధనం మార్గంలో ఉంది

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**పీలేరు, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** జిల్లాలో పెట్రోలు, డీజిల్ ఇంధన కొరత లేదని, ఈ విషయంపై వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు.సోమవారం పీలేరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సంయుక్త పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో పెట్రోల్ డీజిల్ కొరతపై కొన్ని వార్తలు ప్రచారం అయ్యాయి. ఈ విషయమై జిల్లాలలో కలెక్టర్ మరియు ఎస్పీలు ఇంధనం అందుబాటుపై సమన్వయంగా పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నిన్నటి నుండి ఇంధనం అందుబాటుపై జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తోంది. ముఖ్యంగా జిల్లాలో ఇంధన కొరత లేదు. దీనిపై వచ్చే అపోహాలు వదంతులు ప్రజలు నమ్మరాదు. ఈ విషయమై కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో ఇంధనం అందుబాటు, వినియోగము అంశాలలో నిన్న ఆదివారం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ కూడా పాత్రికేయుల సమావేశం నిర్వహించి జిల్లాలో ఇంధనం కొరత లేదని పరిస్థితిని వివరించడం జరిగింది. ఈ విషయమై ఈరోజు ఉదయం నుంచి ఎస్పీ గారితో కలిసి చాలా లోతుగా మరియు క్లోజ్ గా పర్యవేక్షణ చేస్తున్నాము. జిల్లా నందలి గుర్రంకొండ, చిన్నమండెం, రాయచోటి, కలకడ, పీలేరులు మండలాలలో క్షేత్రస్థాయిలో పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేయడం కూడా జరిగింది. ఎస్పీ గారి ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ మరియు రెవిన్యూ వింగ్ ఈ అంశంపై పూర్తిగా నియంత్రణ, పర్యవేక్షణ పై దృష్టి పెట్టి ఉన్నారు. ప్రతి పెట్రోల్ బంకు దగ్గర ఒక కానిస్టేబుల్ మరియు విఆర్ఓ ను ఉంచడం జరిగింది.ఇంధనం విషయానికి వస్తే జిల్లాలో 136 పెట్రోల్ బంకులు ఉన్నవి. ఇందులో ఐఓసీఎల్ 53, హెచ్పీసీఎల్ 40, భారత్ పెట్రోలియం 43 ఉన్నాయి. రోజువారి సేల్స్ చూస్తే 1.28 లక్షల లీటర్ల పెట్రోలు, 1.60 లక్షల లీటర్ల డీజిల్ వినియోగం అవుతోందని అధికారులు చెప్పారు. నిన్న (ఆదివారం)జిల్లాలో స్టాక్ పరిశీలిస్తే.. 4.22, 624 లీటర్ల పెట్రోలు, 4,59,216 లీటర్ల డీజిల్ అందుబాటులో ఉంది. ఇందులో నిన్న, నేడు కలిపి 2.44 లక్షల లీటర్ల పెట్రోలు, 3.00 లక్షల లీటర్ల డీజిల్ అమ్మకాలు జరిగాయి అన్నారు. ఇంధనం సరఫరా చేసే అన్ని కంపెనీలు రాష్ట్రస్థాయి అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకొని రాత్రింబవళ్లు ఇంధనాన్ని సరఫరా చేయాలని ఎక్కడ కూడా అంతరాయం కలుగురాదని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇంధన సరఫరా కంపెనీలకు సూచించినట్లు తెలిపారు. నిన్న ఆదివారం కావడంతో ఇంధన కేటాయింపు వాహనాలు బయలుదేరడం ఆలస్యమైంది. దీంతో కొన్ని బంకుల్లో ఇంధనం కొరత వచ్చినట్లు సమాచారం అందింది. కానీ ఎక్కడ కూడా రద్దీ గాని, వాహనాలకు ఇంధనం అందలేదని నోటీస్ కు రాలేదు. చిత్తూరు జిల్లా యాదమరి నుంచి ఐఓసీఎల్, కడప నుంచి హెచ్పీసీఎల్, అనంతపురం డిపో గుత్తి నుంచి భారత్ పెట్రోలియం వారి నుంచి ఈ మూడు కంపెనీల నుంచి 2.57 లక్షల లీటర్ల పెట్రోలు, 5.09 లక్షల లీటర్ల డీజిల్ ఇంధన వాహనాలు జిల్లాకు బయలుదేరినట్లు నేటి సాయంత్రం 6.00 గంటలకు సమాచారం అందింది. ఇవి నేటి రాత్రి లేదా రేపు ఉదయానికి జిల్లాకు ఇంధనం వస్తోందని చెప్పారు. నిన్న రాత్రి, ఉదయం జిల్లాకు వచ్చిన స్టాక్ చూస్తే పెట్రోలు దాదాపు 4.10 లక్షల లీటర్లు, 4.40 లక్షల లీటర్ల డీజిల్ అందుబాటులో ఉంది. రెండు రోజులకు సరిపడా ఇంధనం జిల్లాలో ఉంది మరియు మూడు రోజులకు సరిపడా ఇంధనం వస్తోంది. ఇవన్నీ కలిపితే దాదాపు వారం రోజులకు సరిపడా నిల్వలు జిల్లాలో ఉంటాయి. కాబట్టి ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందరాదు , వదంతులు నమ్మరాదన్నారు. అసత్య వదంతులను వ్యాప్తి చేసే వారిపై పోలీసు గట్టి నిఘా పెట్టడం జరిగింది. ఎక్కడైనా సోషల్ మీడియాలో ఇంధన కొరతపై అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్ల కారణంగా కొందరు అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎక్కడా ఇంధన కొరత లేదని, క్షేత్రస్థాయిలో పరిశీలనలో స్పష్టమైందన్నారు. కొన్నిచోట్ల తాత్కాలికంగా స్టాక్ తగ్గినా, అదే రోజు సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే పోలీసు లేదా రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా రాయచోటి ఏరియా హాస్పిటల్ ఎ డి శివారెడ్డికి సన్మానం





**-పశువుల పెంపకం రైతుకు జీవనాడి.**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి.**

**రాయచోటి ఏప్రిల్ ఏప్రిల్-27-(ప్రజా జ్యోతి)** పశువుల పెంపకం రైతుకు జీవనాడి లాంటిదని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి అన్నారు.ఏప్రిల్ నెల 27వ తేదీన ప్రపంచ పశువైద్య దినోత్సవ సందర్భంగా రంగారెడ్డి అన్నమయ్య జిల్లా రాయచోటి ఏరియా పశువుల హాస్పిటల్ దగ్గర ఎ డి శివారెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ ఎ డి శివారెడ్డి మూగజీవాలకు చేస్తున్న సేవలను కొనియాడారు. మూగజీవాలు తమకు వచ్చిన బాధను చెప్పలేవని, వాటి బాధను అర్థం చేసుకొని వాటికి చికిత్స చేయడం గొప్ప కార్యక్రమమని తెలిపారు. మూగజీవాలకు సేవ చేయడం భగవంతునికి సేవ చేయడం లాంటిదని, శివారెడ్డి లాంటి వ్యక్తులు ఆయురారోగ్యాలతో విలసిల్లుతూ, నోటితో తమ బాధను చెప్పలేని మూగ జీవాలకు సేవచేస్తూ పుణ్యఫలం పొందాలని ఆయన అభిలశించారు. కరువు కాటకాలతో విల విల లాడుతూ, పెట్టిన పంటలు చేతికందక, పూటగడవక దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు పశు పోషణ అనునది ఎంతో సహకరిస్తుందని రంగారెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకుంటున్నామని, బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు పొంది, వ్యవసాయానికి తోడుగా పశు పోషణ చేసుకుని ఊరట పొందాలని అంటున్నాయని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, పశుపోషణ ద్వారా కొంత ఆదాయాన్ని పొంది కుటుంబాలను పోషించుకోవచ్చనే రైతుల ఆశలపై బ్యాంకులు నీళ్లు చల్లుతున్నాయని రంగారెడ్డి ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు బ్యాంకుల వద్దకువెళ్లి ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించినప్పుడు మీకు క్రాప్ లోన్లు ఇస్తున్నాము వాటితో పాటుగా పశువుల కొరకు లోన్లు ఇవ్వడం కుదరదని బ్యాంకు అధికారులు అంటున్నారని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని క్రాప్ లోన్లతో సంబంధం లేకుండా పశువులను కొని మేపుకొనుట కొరకు అదనంగా లోన్లు ఇచ్చునట్లు బ్యాంకులకు ఆదేశాలు జారీ చేయాలని రంగారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంరాయచోటి ఏరియా అధ్యక్షుడు హరినాథ నాయుడు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయింది

చెప్పారని గుర్తుచేశారు. సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పినా తాను రాజీపడలేదని, అది తన చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. ప్రజలకు ఇన్ని కార్యక్రమాలు చేసినా ఎందుకు ఓడామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్నా ఎందుకు ఓడిపోయామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్న ఆయన రాశి కాదు వాసి ముఖ్యమన్నారు.

**రాజీనామా చేయమంటే పారిపోయారు**

సింగరేణి కార్మికులకు అన్నీ చేసినా ఆ ప్రాంతంలో ఓడిపోయామన్న కేసీఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయాలంటే కిషన్‌రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేతకావట్లేదని కేసీఆర్ ధ్వజమెత్తారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని, ఇది ఒక చిల్లర ప్రభుత్వం, ఆ మాటలు ఏంటి? అని దుయ్యబట్టారు. తెలంగాణను కాంగ్రెస్ నాయకులు పెంటకుప్పగా మార్చారని మండిపడ్డారు.

అన్ని కమిటీల రద్దు : బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలు రద్దు చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదులో సాధారణ సభ్యత్వానికి రూ.10 రుసుము, క్రియాశీల సభ్యత్వానికి రూ.50లుగా నిర్ణయించారు.రాష్ట్రంలో పండిన పంటలన్నీ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ



తీర్మానం చేసింది. మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. పండిన పంటలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది పంటల కొనుగోళ్లపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. రైతులకు పూర్తి అండగా నిలవాలని చెప్పారు. సభ్యత్వం కోసం ప్రతి జిల్లాకు ఒక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు ఇవ్వాలని నిర్ణయించారు.

## బాపట్లలో తహసీల్దార్ సలీమా పెట్రోల్ బంక్‌ల తనిఖీ



**బాపట్ల ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో తహసీల్దార్ సలీమా పెట్రోల్ బంక్‌లపై తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా బంక్‌లలో ఇంధన నిల్వలు, సరఫరా స్థితి, వినియోగదారులకు అందిస్తున్న సేవలపై పరిశీలన చేపట్టారు. కొలతలలో ఎటువంటి లోపాలు లేకుండా, ధరలను స్పష్టంగా ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సలీమా మాట్లాడుతూ, ఇంధన కొరతపై అనవసర భయాందోళనలు సృష్టించవద్దని, ఎవరైనా అక్రమంగా నిల్వలు ఉంచి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు సరైన సమయంలో సరఫరా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ ఫణికుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## పెట్రోల్ బంకులపై ఎస్పీ ఆకస్మిక తనిఖీలు -- కొరత లేదని స్పష్టం



**బాపట్ల ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వార్తల నేపథ్యంలో బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ సోమవారం చీరాల పట్టణంలోని ఎస్ ఎస్ ఫిల్లింగ్ స్టేషన్, మామిడి ఫిల్లింగ్ స్టేషన్, అనూష ఫిల్లింగ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బంక్ యజమానులతో చర్చించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, కేవలం సరఫరా అంతరాయం మరియు ఒక్కసారిగా పెరిగిన డిమాండ్ వల్ల తాత్కాలిక రద్దీ ఏర్పడిందని ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా అవసరమైనంత మాత్రమే ఇంధనం వినియోగించాలని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పెట్రోల్ బంక్ వద్ద పోలీస్ నిఘా ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలలో బాపట్ల డి.ఎస్.పి, చీరాల ఒకటో పట్టణ, రెండో పట్టణ, రూరల్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాట్రేనికోన లో పెట్రోల్ బంక్ ను తనిఖీ చేసిన ఆర్డివో



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంకాట్రేనికోన మండలం డీజిల్ ఇబ్బందులు తో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయం మీడియా లో వస్తున్న తరుణం లో అమలాపురం ఆర్డివో జి మమ్మి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా శివ శంకర ఏజెన్సీ ని తనిఖీ చేశారు పెట్రోల్, డీజిల్ నిల్వలను, స్టాక్ రికార్డు లను పరిశీలించారు. పెట్రోల్ 8183 లీటర్లు, డీజిల్ 10,280 లీటర్లు అందుబాటులో ఉందని తెలిపారు.నిబంధనలు ప్రకారం అమ్మకాలు జరపాలని, వ్యవసాయం, ఆక్వా కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు . నిబంధనలు అతిక్రమి స్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమం లో తహసీల్దార్ రవి కిరణ్ , ఎస్ ఐ అవినాష్,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్, వి ఆర్ ఓ రామకృష్ణ, బంక్ యాజమాన్యం సిబ్బంది ఉన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపిడబ్ల్యూజేఎఫ్ చింతూరు డివిజన్ కమిటీ

**జర్నలిస్టులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే శిరీష దేవి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చింతూరు డివిజన్ కమిటీ ఎన్నిక**

**కూనవరం, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, జర్నలిస్టుల సంక్షేమం కోసం అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అతిథులుగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయిలో 17 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయగా, చింతూరు డివిజన్‌కు సంబంధించి 10 మంది సభ్యులతో డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో అధ్య క్షుడిగా ఎస్.కె. ఇబ్రహీం (వార్త), కార్యదర్శిగా సత్య (మనం), ట్రెజరర్‌గా చెలికాని బాలు (జనస్వరం), గౌరవ అధ్యక్షుడిగా కుంజా అనిల్ (త్రివర్ణభూమి), ఉపాధ్యక్షులుగా కె. కిరణ్ బాబు (ప్రజా జ్యోతి), ఎం. వెంకట్రావు, జాయింట్ సెక్రటరీగా వి5 ప్రతినిధి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తోటి మీడియా



మిత్రులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసి, జర్నలిస్టుల హక్కుల సాధనలో కమిటీ సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## పురుషోత్తపట్నం రైతుల సమస్యల పరిష్కారానికి చర్చలు



**ఎటపాక, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** దశాబ్దాలుగా కొనసాగుతున్న భద్రాచలం రామాలయం మరియు పురుషోత్తపట్నం గ్రామం రైతుల మధ్య ఉన్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని దేవస్థానం అధికారులు రైతులతో పలు విడతలుగా సమావేశాలు నిర్వహించారు. రైతులను పిలిపించి రెండు నుంచి మూడు సార్లు చర్చలు జరిపి వారి సమస్యలను తెలుసుకొని పంటలు పండించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సహకరిస్తామని దేవస్థానం తరఫున హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవస్థానానికి చెల్లించాల్సిన ఆక్యుపేషన్ చార్జీలు రైతులు తప్పనిసరిగా చెల్లించాలని సూచించగా రైతులు సానుకూలంగా స్పందించారు. కొందరు రైతులు అక్కడికక్కడే చార్జీలు చెల్లించారు. రైతుల ఇబ్బందులను అర్థం చేసుకుని, వారికి సమస్యలు లేకుండా చేస్తూనే దేవస్థానానికి రావలసిన ఆదాయాన్ని సమకూర్చిన ప్రస్తుత ఈవో దామోదర్ రావును పురుషోత్తపట్నం గ్రామస్తులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, గతంలో పనిచేసిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు తమ సమస్యలను వినేందుకు ముందుకు రాలేదని, అయితే ప్రస్తుత ఈవో దామోదర్ రావు రైతుల సమస్యలు మరియు దేవస్థానం ప్రయోజనాలు రెండింటినీ సమన్వయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రయాణికులను దోచుకున్న ఆటోవాలా

**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 27** కడప చెన్నూరు ఆటోల ప్రయాణానికి 20 రూపాయలు చార్జీ తీసుకుంటారు, అయితే రెండు రోజుల నుంచి డీజిల్ కొరత ఏర్పడడంతో ఇదే అవకాశం గా ఆటోలో ప్రయాణానికి 20 రూపాయలు బదులు 30 రూపాయలు తీసుకుంటున్నారు. చెన్నూర్ నుంచి కడప ఆర్టీసీ బస్సులో 20 రూపాయలు టికెట్ తీసుకుంటారు ఆటవాళాలు 30 రూపాయలు వసూలు చేస్తున్నారు ఏమంటే డీజిల్ దొరకడం లేదని. ఆయన డీజిల్ రీజన్ లో పాత రేట్లకే అమ్ముచున్నారు. అయినా కూడా ఆటోలో ప్రయాణికుల నుండి అధిక మొత్తం టికెట్ చేయడం అన్యాయమని ఆటోలో ప్రయాణం చేసే ప్రయాణికులు వాపోతున్నారు. అధిక టికెట్ తీసుకోకుండా సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు

## నారా లోకేష్ బాబుకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం తెలుగు దేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మొట్ట మొదటిసారి ఉత్తరాంధ్ర పర్యటనకు విచ్చేసిన నారా లోకేష్ బాబు కి శుభాకాంక్షలు తెలియ జేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మొట్ట మొదటి సారి ఉత్తరాంధ్ర పర్యటనకు ఈరోజు విచ్చేసిన రాష్ట్ర విద్యాశా ఖామాత్యులు నారా లోకేష్ బాబు కి విశాఖపట్నం విమానా శ్రయంలో కలిసి శుభాకాంక్షలు తెలియ జేసిన పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు, అసెంబ్లీ ప్రైవిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ పోలవరం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా

**ఉపాధ్యక్షుడిగా ఇంతియాజ్ ఎన్నిక 99 టీవీ ప్రతినిధి ఇంతియాజ్‌కు జర్నలిస్టు వర్గాల అభినందనలు**

**జర్నలిస్టుల హక్కుల సాధనలో మరింత చురుకైన పాత్ర పోషిస్తానన్న ఇంతియాజ్**



**కూనవరం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏ పి డబ్ల్యూ జే ఎఫ్ ) రాష్ట్రవ్యాప్తంగా బలమైన జర్నలిస్టు సంఘంగా కొనసాగుతోంది. ఈ ఫెడరే షన్ రాష్ట్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు న్యూస్ ఏజెన్సీలకు చెందిన జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి పనిచేస్తోంది. ఏ పి డబ్ల్యూ జె ఎఫ్, ఈ క్రమంలో పోలవరం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులుగా 99 టీవీ న్యూస్ ప్రతినిధి ఇంతి యాజ్ ఎన్నిక కావడం జర్నలిస్టు వర్గాల్లో హర్షాతిరేకాలకు దారితీసింది. మీడియా రంగంలో నిష్పక్షపాత వార్తా ప్రసారం, ప్రజా సమస్యల వెలికితీతలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఇంతియాజ్‌కు ఈ పదవి రావడం పట్ల సహచర విలేకరులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ అనేది రాష్ట్ర స్థాయిలో నమోదైన వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధి సంఘం కాగా, జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమం, వృత్తి గౌరవం కోసం పలు ఉద్యమాలు నిర్వహిస్తూ వస్తోంది. ఏ పి డబ్ల్యూ జె ఫ్, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇంతియాజ్ మాట్లా డుతూ, "జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల హక్కుల సాధన, జిల్లా స్థాయిలో సంఘ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తాను. ఫెడరేషన్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను" అని తెలిపారు. పోలవరం జిల్లా జర్నలిస్టు సంఘ నాయకులు మాటా ్లడుతూ ఇంతియాజ్ ఎన్నిక జిల్లాలో ఎల క్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు మరింత బలం చేకూరుస్తుందని, యువ జర్నలిస్టులకు ఇది ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇంతియాజ్‌కు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మిత్రులు శుభా కాంక్షలు తెలియ జేస్తున్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా సహాయక కార్యదర్శిగా ఎం

**శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక టీవీ 999 24ఐ7 ప్రతినిధికి జర్నలిస్టు వర్గాల హృదయపూర్వక అభినందనలు -- మీడియా సేవలకు గుర్తింపుగా కీలక బాధ్యత**

**కూనవరం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏ పి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్రవ్యాప్తంగా క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. ఈ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి జరిగిన ఎన్నికల్లో టి.వి 999 24ఐ7 ఛానల్ ప్రతినిధి ఎం. శ్రీనివాస్ గారు సహాయక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జర్నలిస్టు వర్గాల్లో హర్షాతిరేకాన్ని కలిగించింది. ( ఏ పీ డబ్ల్యు జె ఎఫ్ ) నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, నిజాయితీ గల వార్తా ప్రసారంలో, గ్రామీణ ప్రాంతాల గొంతుకగా నిలుస్తూ మీడియా రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఎం. శ్రీనివాస్ కి ఈ పదవి దక్కడం పట్ల సహచర పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, మిత్రులు, అభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం, సభ్యుల ఐక్యత, వృత్తి రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల సాధనలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఫెడరేషన్ నాయకత్వానికి, చింతూరు డివిజన్ జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిస్వార్థంగా పనిచేస్తూ, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమస్యలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# ప్రజల అవసరాలతో చెలగాటం

**మాజీ ఎమ్మెల్యేరెడ్డిశాంతి.**

**తే.ది. 27/04/2026.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం ప్రజల అవసరాలతో చెలగాటం ఆంధ్రప్రదేశ్‌లో కృత్రిమంగా పెట్రోల్, డీజిల్ కొరత సృష్టించి, సామాన్యుడిని ఇబ్బందుల్లోకి నెడుతున్న ప్రభుత్వం మరియు డీలర్లు. ఇది కుమ్మక్కు రాజకీయం కాదా. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోల్, డీజిల్ సంక్షోభం తలెత్తడం వెనుక ప్రభుత్వం మరియు డీలర్ల మధ్య ఉన్న భారీ కుట్ర దాగి ఉందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి విమర్శించారు. గడిచిన మూడు రోజులుగా రాష్ట్రంలో ఇంధన సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. ప్రజలు బంకుల వద్ద గంటల తరబడి వేచి చూస్తున్నా, ప్రభుత్వంలో మాత్రం కనీసం చలనం లేదు. ఇదంతా ప్రభుత్వం సృష్టించిన కృత్రిమ కొరత తప్ప మరొకటి కాదు. మా పార్టీ ఎంపీలు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిని సంప్రదించినప్పుడు, దేశంలో ఎక్కడా సరఫరా లోటు లేదని, ఒక్క ఇండెంట్ కూడా పెండింగ్‌లో లేదని స్పష్టం చేశారు. కేంద్రం సరఫరా సజావుగా చేస్తున్నప్పుడు, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే బంకులు ఎందుకు మూతపడుతున్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే ఇంధన ధరలు పెరుగుతాయనే ప్రచారాన్ని ఆసరాగా చేసుకుని, డీలర్లు స్టాక్ అట్టి పెట్టుకుంటున్నారు. ఈ విషయం ప్రభుత్వానికి తెలిసినా, కనీసం రివ్యూ సమావేశం నిర్వహించకుండా కేవలం లీక్‌లతో కాలక్షేపం చేస్తోంది. దీన్ని బట్టి చూస్తే డీలర్లు, ప్రభుత్వం కుమ్మక్కయ్యారని స్పష్టమవుతోంది. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ వంటి పొరుగు రాష్ట్రాల్లో సరఫరా సాధారణంగా ఉంది. కానీ మన రాష్ట్రంలోని 4,510 బంకుల్లో దాదాపు 70 శాతం బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టడం వెనుక ఉన్న కుట్రను ప్రజలు గమనిస్తున్నారు. సామాన్య ప్రజలు, రవాణా రంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని అక్రమ నిల్వలను బయటకు తీసి, సామాన్యుడికి ఇంధనం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చేపల మార్కెట్ కు గదులు ఏర్పాటు చేయాలి మత్స్యశాఖ డైరెక్టర్ ఎం, వెంకటసుబ్బయ్య



**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 27** కడప నగరం చుట్టూ, జిల్లాలో మత్స్యకారుల కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని కడప నగరంలో చేపలు అమ్ముకునేందుకు మార్కెట్ గదులను ఏర్పాటు చేయాలని శాఖ డైరెక్టర్ ఎం వెంకటసుబ్బయ్య జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఆయన సోమవారం చెన్నూరు విలేకరులతో మాట్లాడుతూ కడప చుట్టుపక్కల చెన్నూరు, కమలాపురం, కాజీపేట, ఒంటిమిట్ట, వీరభనాయునిపల్లి, సిద్దోటం, పలు మండలాల్లో ఉన్న మత్స్యకారులు చేపలు పట్టుకొని వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తున్నారు . కడప నగరం దగ్గరగా ఉన్న వ్యాపారం చేసుకునేందుకు గత కొన్నేళ్లుగా కడప నగరం సరియైన మార్కెట్ గదిలేక, వ్యాపార స్థలం లేక మత్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. చెన్నూరు నుండి రాష్ట్రంతో ఇతర రాష్ట్రాలకు కూడా చేపల వ్యాపారం నిమిత్తం, తీసుకొని పోతూ ఉంటారు. కడప నగరమునకు రోజు చాపలను తీసుకునిపోతూ వ్యాపారం ఎక్కువగా ఉన్నందున నగరంలో చేపల వ్యాపారానికి తగిన గదులను, స్థలమును ఏర్పాటు చేయాలని మత్యకార సంఘం సభ్యులు కోరుతున్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ పోలవరం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా చింతూరు డివిజన్ కొత్త కమిటీ ఎన్నిక

**జర్నలిస్టుల ఐక్యతకు నూతన బాటలు వేసిన మీడియా ప్రతినిధులు**





**కూనవరం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా, చింతూరు డివిజన్ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పోలవరం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా చింతూరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తి అభివృద్ధి, పరస్పర సహకారం లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షుడిగా వి. సత్యనారాయణ (ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), కార్యదర్శిగా రాంబాబు (సివిఆర్) ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా ఎస్.కె. ఇంతాజ్ (99 టీవీ), ట్రెజరర్‌గా ఎం. వినయ్ ప్రసాద్ (10 టీవీ) బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా ఎం. శ్రీనివాస్ (టీవీ 999 24ఐ7), రామకృష్ణ (999 టీవీ)లిలిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సమాచార రంగంలో నైతిక విలువల పరిరక్షణ, గ్రామీణ ప్రాంత మీడియా ప్రతినిధుల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. చింతూరు డివిజన్ పరిధిలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నికపై పలువురు మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మరియు చింతూరు డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూ చింతూరు డివిజన్ కు చెందిన అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు

## ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడిగా కొండయ్య ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాశక్తి ప్రతినిధికి అభినందనల వెల్లువ**



**కూనవరం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ సభ్యుడిగా ప్రజాశక్తి ప్రింట్ మీడియా ప్రతినిధి కొండయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జర్నలిస్టు హక్కుల పరిరక్షణ, మీడియా రంగ అభివృద్ధి, విలేకరుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కొండయ్యకు ఈ పదవి దక్కడం పట్ల ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మీడియా మిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. కొండయ్య జర్నలిజం వృత్తిలో నిబద్ధత, నిజాయితీ, ప్రజా సమస్యలపై స్పందించే తీరు కారణంగానే ఈ గౌరవ స్థానం లభించిందని పలువురు కొనియాడారు. భవిష్యత్తులో జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, మీడియా వర్గాల ఐక్యతకు మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు.

# హొళగుంద లో ఏప్రిల్ 30 నుండి చిల్డ్రన్ సమ్మర్ క్యాంప్ వేడుకలు


**బెరయ క్రిస్టియన్ అసెంబ్లీ ఆధ్వర్యంలో పిల్లల కోసం వేసవి విజ్ఞాన విందు...**

**హొళగుంద, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి న్యూస్: –** నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో చిన్నారులను క్రమశిక్షణ కలిగిన మార్గంలో నడిపించేందుకు హోళగుందలోని బెరయ క్రిస్టియన్ అసెంబ్లీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా నగర్, 10వ వార్డులోని చర్చి ప్రాంగణంలో ఈ నెల 30వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా చిల్డ్రన్ సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బ్రదర్. జాషువా నాని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది "నేను నా దేశమును ప్రేమించుచున్నాను" అనే గొప్ప ఆశయంతో ఈ శిబిరాన్ని రూపొందించారు. కేవలం విజ్ఞానమే కాకుండా, వినోదం మరియు ఆధ్యాత్మిక వికాసమే లక్ష్యంగా సాగే ఈ క్యాంప్ ఏప్రిల్ 30 గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై, మే 1శుక్రవారం మే 2 శనివారం వరకు కొనసాగుతుంది. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా మరియు వక్తలుగా ప్రకాశం జిల్లా దొనకొండ ప్రాంతానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త యూదా రాజు మరియు కళ్యాణదుర్గం సునీల్ విచ్చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరు తమ మధురమైన బోధనల ద్వారా చిన్నారులకు నైతిక విలువలను బోధిస్తారన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృధా చేయకుండా, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. శిబిరంలో భాగంగా ప్రతిరోజూ బైబిల్ పాఠాలు, మిషనరీల స్ఫూర్తిదాయక కథలతో పాటు పిల్లలకు ఎంతో ఇష్టమైన పప్పెట్ షో అద్భుతమైన మ్యాజిక్ షోలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఆటలు,పాటలు,క్రాఫ్ట్ వర్క్ మరియు మ్యూజిక్ షోలు పిల్లలను ఎంతగానో ఆకట్టుకునే రూపొందించామన్నారు.ఈ శిబిరంలో నేర్చుకునే అంశాలు వారి భవిష్యత్తుకు పునాదిగా మారుతాయని చర్చ్ యొక్క ప్రతినిధులు ఆ సభ వ్యక్తం చేశారు. హోళగుంద గ్రామం మరియు చుట్టుపక్కల ప్రాంతాల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వేసవి శిబిరానికి పంపించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని వారు కోరారు.



## సీఎం చంద్రబాబు నాయుడుకు 'బిజినెస్ రిఫార్మర్' అవార్డు దక్కడం రాష్ట్రానికే గర్వకారణం ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ కమిటీ సభ్యుడు సుధాకర్

**హోళగుంద, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రతిష్టాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డు లభించడం పట్ల ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన విధానపరమైన సంస్కరణలకు, ఆయన పడిన కష్టానికి దక్కిన గొప్ప గౌరవం అని వ్యాఖ్యానించారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు.అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం తమకు దక్కిన గొప్ప అదృష్టమని, ఆయన పాలనలో రాష్ట్రం మరిన్ని మైలురాళ్లను అధిగమిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# తోటపల్లిలో కన్నులపండువగా శ్రీ సత్యనారాయణ స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం





**భక్తి పారవశ్యంలో మునిగితేలిన భక్తజనం సత్యదేవ..**

**నామస్మరణతో మారుమోగిన కళ్యాణ ప్రాంగణం**

**ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన తోటపల్లి గ్రామం**

**ఎటపాక, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని తోటపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శాస్త్రో క్తంగా కళ్యాణ ఘట్టాలను. ఆలయ అర్చకులు శ్రీ గొట్టుపుళ్ళ చెన్నకృష్ణమాచార్యులు వారి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శాస్త్రోక్తంగా సాగింది. సోమవారం ఉదయం నుంచే స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వైశాఖ శుక్ల ఏకాదశి పుబ్బా నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నంలో. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వేద మంత్రోచ్చా రణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి తిరుకళ్యాణ మహో త్సవం శోభాయమానంగా సాగింది. అర్చక స్వాములు జీలకర్ర--బెల్లం, మాంగల్య ధారణ ఘట్టాలను వేదోక్తంగా నిర్వహించగా, భక్తులు గోవింద నామస్మరణతో కళ్యాణ ప్రాంగణాన్ని మారుమోగించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకను తిలకిం చడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణం అనంతరం భక్తులకు ఎటు వంటి ఇబ్బం దులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. స్వామివారిని రంగురంగుల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. కళ్యాణానంతరం భక్తులకు భారీగా తీర్థప్రసాద వినియోగం మరియు అన్నసం తర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులందరూ స్వామి వారిని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రుల య్యారు. భక్తుల రాకతో తోటపల్లి గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావ రణంతో కళకళలాడింది.

## శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు 265వ జయంతి వేడుకలు




**చింతూరు ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జన్మదిన వేడుకలను చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ రాజా వెంకటాద్రి నాయుడు 1761 ఏప్రిల్ 27వ తేదీన కృష్ణా మండలంలో తండ్రి జక్కన్న తల్లి అచ్చమ్మ పుణ్య దంపతులకు జన్మించారన్నారు. వాసిరెడ్డి వంశం వారు తొలుత స్వతంత్రులైనను తర్వాత గోల్కొండ నవాబులకు, తర్వాత బ్రిటిష్ వారికి సామంతులుగా ఉండి గుంటూరు మండలాన్ని, కృష్ణ మండలాన్ని పరిపాలించారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ యం. శేఖర్ మాట్లాడుతూ వెంకటాద్రినాయుడు గొప్ప కవి, పండిత పోషకుడు మంచి పరిపాలనాదక్షుడు. ఆనాటి కాలంలో ఉన్న పిండారీలు అనే దారి దోపిడి దొంగలను నిర్మూలించి సామాన్య ప్రజలకు రక్షణ కల్పించారని తెలిపారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు జి.వెంకట్రావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని కృష్ణ, గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిపాలించిన శాతవాహన రాజుల తరువాత శ్రీ రాజా వెంకటాద్రి నాయుడు లాంటి గొప్ప యోధుడు ధరణికోటను రాజధానిగా చేసుకుని ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ అప్పనమ్మ, జి హారతి, కె శైలజ, ఎం నాగమోహన్, ఎన్ ఆనంద్, కే ఎల్ ప్రసన్న, కె కీర్తి, ఆర్ కిరణ్మయి తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చోడవరంలో అంగరంగ వైభవంగా సత్యదేవుని కళ్యాణం

**భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన ఆలయ కమిటీ**

**భారీగా తరలివచ్చిన భక్తులు..అన్నప్రసాద వితరణ**







**ఎటపాక, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలం చోడవరం గ్రామంలో వెలసిన శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. ఏటా నిర్వహించే ఈ వేడుకను వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో చోడవరం గ్రామం భక్తి చైతన్యంతో పులకించిపోయింది. ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అర్చకులు, అనంతరం శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. భక్తులు గోవింద నామస్మరణల మధ్య స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. అనంతరం భక్తులందరికీ భారీగా అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ వేడుకలో భాగంగా సమరసత సేవా ఫౌండేషన్ ఎటపాక మండల కమిటీ మరియు చింతూరు డివిజన్ కమిటీలు పాల్గొని ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించాయి. వారు ఆలపించిన భక్తి సంకీర్తనలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ఎండ తీవ్రత దృష్ట్యా ఆలయ కమిటీ వారు భక్తుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎండ వేడిని తట్టుకునేందుకు చల్లని మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ వేడిమి తగలకుండా ప్రత్యేకంగా కూలర్లను ఏర్పాటు చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## గన్నవరం గర్వపడేలా.. రాష్ట్ర స్థాయిలోనే 'కుంజా నోక్షిత' మేటి!

**ఈఎంఆర్ఎస్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కుంజా నోక్షిత**

**కుంజా నోక్షితకు పలువురి నుండి అభినందనల వెల్లువ.**




**ఎటపాక, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎంఆర్ఎస్) ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన విద్యార్థిని కుంజా నోక్షిత రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి అపూర్వ ప్రతిభ చాటింది. ఆదివారం విడుదలైన ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం ద్వారా ఆమె గన్నవరం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.గన్నవరం గ్రామానికి చెందిన కుంజా శ్రీను--సమ్మక్క దంపతుల కుమార్తె అయిన నోక్షిత సాధారణ కుటుంబానికి చెందినప్పటికీ కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం సాధించడం విశేషం. పట్టుదల, క్రమశిక్షణతో సాధించిన ఈ విజయంతో ఆమె ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. నోక్షిత విజయం పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ కుమార్తె విజయంలో గురువుల సహకారం ఎంతో కీలకమని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయంతో గన్నవరం గ్రామం పేరు రాష్ట్ర స్థాయిలో మార్మోగిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నంద్యాలలో ఇంధన కొరత లేదు

**పానిక్ బాయింగ్ వద్దు.. అవసరానికి మాత్రమే ఇంధనం వినియోగించాలి: జిల్లా యంత్రాంగం సూచనలు**

**పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు – బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు**


**కూపన్ తప్పనిసరి.. క్యాన్లలో ఇంధన సరఫరాపై కఠిన నిబంధనలు అమలు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ**





**నంద్యాల ఏప్రిల్ = 27 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితులు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఐఓసిఎల్ ( బిపిసిఎల్ హెచ్‌పిసిఎల్ వంటి పలు పెట్రోల్ బంకులను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపియస్ గారితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా పరిస్థితులు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని స్పష్టంచేశారు. ప్రస్తుతం ఎక్కడా ఇంధన కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరానికి అనుగుణంగా అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా ఇంధనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సరఫరా సజావుగా కొనసాగుతున్నందున, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోరని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 223 పెట్రోల్ బంకులు పనిచేస్తుండగా, వాటిలో 33 రిలయన్స్, 2 జియో బంకులు ఉండగా, మిగిలినవి ఐఓసిఎల్ బిపిసిఎల్ హెచ్‌పిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయన్నారు. అన్ని బంకుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని కలెక్టర్ ధృవీకరించారు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం సమయంలో తాత్కాలికంగా డీజిల్ నిల్వలు తగ్గిన విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులతో సమన్వయం చేసి, సాయంత్రం 5 గంటల కల్లా అన్ని బంకుల్లో సరఫరా సాధారణ స్థితికి తీసుకువస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రజలు అనవసరంగా ఆందోళనకు గురికాకుండా, సాధారణ అవసరాలకు సరిపడా మాత్రమే ఇంధనం వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కాన్లలో లేదా డ్రమ్‌లలో అధిక మొత్తంలో ఇంధనాన్ని నిల్వ చేయవద్దని సూచించారు. ఇంధనాన్ని కాన్లలో సరఫరా చేయడంపై కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం హార్వెస్టర్లు, ట్రాక్టర్లకు డీజిల్ కావాలంటే సంబంధిత వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ ధృవీకరించిన కూపన్ తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రధాన ఆయిల్ కంపెనీల పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి బంక్ వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులను పర్యవేక్షణ కోసం నియమించామన్నారు. పెట్రోల్, డీజిల్‌ను లూజ్‌గా (క్యాన్లు, బాటిళ్లలో) విక్రయించడం పూర్తిగా నిషేధించామని, కేవలం అధికారుల ధృవీకరణ ఉన్న కూపన్‌తోనే రైతులకు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నందున ప్రజలు ఎవరూ భయాందోళనలకు గురికావద్దని, అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేయకుండా సహకరించాలని ఎస్పీ సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు సహకరించి పరిస్థితిని సాధారణంగా కొనసాగించేందుకు సహాయం చేయాలని అధికారులు కోరారు.

## శ్రీ.శ్రీ.శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆళ్లగడ్డ డి యస్ పి గారికి ఆహ్వాన పత్రిక



**కోవెలకుంట్ల ఏప్రిల్ = 27ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆళ్లగడ్డ డి యస్ పి పి.శ్రీనివాసరావు గారికి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గుద్దేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి( గుండయ్య), వైస్ చైర్మన్ కరిమద్దుల లక్ష్మీ నాగేంద్రబాబు గార్లు వెళ్లి డిఎస్పి సార్ గారికి బ్రహ్మోత్సవాలకు సంబంధించి జరుగు కార్యక్రమములు గురించి వివరించి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాండురంగ స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగిందిలి.

## పెదవాగు ప్రాజెక్ట్ గండిని త్వరగా పూడ్చాలి :సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్

**మేడేపల్లి, రామవరం పంచాయతీల్లో మంచి నీటి ఎద్దడిని పరిష్కరించండి**



**వేలేరుపాడు :ఏప్రిల్ 27వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** పెదవాగు ప్రాజెక్టు గండి పూడ్చి నిర్మాణం చేపట్టాలని వేలేరుపాడు మండలంలో పెదవాగు ప్రాజెక్టు తెగిపోవడం వల్ల రైతులు సాగునీరు లేక పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పెదవాగులో నీరు లేక మేడేపల్లి,రామవరం గ్రామ పంచాయతీలలోని గ్రామాలు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారని,పరిస్థితి ఈ విధంగా ఉంటే గ్రామాల్లో కనీసం మంచినీరు దొరికే పరిస్థితి కూడా ఉండదని ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే పెదవాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ఈరోజు ప్రజా పరిష్కార వేదికలో వేలేరుపాడు మండల తహసిల్దార్ గారికి రెడ్డిగూడెం గ్రామస్తులు దరఖాస్తు ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు సిరికొండ రామారావు ఆశి లక్ష్మయ్య, వర్సా నాగులు, ఆసి భీమయ్య, ఆసి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాణేలంక పెదపేటలో బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** అంబేద్కర్ కొనసీమ జిల్లా....ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం తాణేలంక పెదపేటలో బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.....ముందుగా అంబేద్కర్ స్తూపం వద్ద పథక ఆవిష్కరణ చేసి భారీ గజమాలతో పూలమాలఅలంకరణ చేసారు....తాణేలంక పెదపేట గ్రామ వాసులు . అంబేద్కర్ వాదులు.. పోరాట యోధులు.. ఉద్యమ కారులు పాము అప్పారావు విగ్రహానికి పూలమాల వేసి అభిమానులు నివాళు లు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ...కుల మత బేధాలు లేకుండా జయంతి వేడుకలు జరుపుకోవాలని అన్నారు. మద్యం..మాంసం.... లేకుండా జయంతి వేడుకలు చేస్తే బాగుంటుంది అన్నారు... యూవత చెడు వ్యాసనాలకు బానిసలూ కాకుండా తల్లి తండ్రులు బాధ్యత వహించాలి అని పిలుపునిచ్చారు...ప్రతి ఒక్కరూ చదువు కుంటేనే భవిష్యత్తు ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో పలు గ్రామాల నుండి అంబేద్కర్ అభిమానులు నాయకులు స్థానిక ప్రజలు మహిళలు పాల్గొన్నారు...

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఎమ్మెల్యే సత్యప్రభ పరామర్శ

**--భాస్కరరావు చిత్రపటానికి నివాళులు**

**--నివాళులర్పించిన జనసేన నేతలు మేడిశెట్టి బాబీ,పెంటకోట మోహన్**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సోమవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పరామర్శించారు.ఇటీవల ఆయన తండ్రి,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ హైదరాబాద్‌లోని నాదెండ్ల స్వగృహానికి వెళ్లి భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నాదెండ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ తదితరులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు.

## అనంతగిరి.మాలింగ వలస గ్రామాల రహదారినీ పరిశీలించినఅరకు డివిజన్ పంచాయతీరాజ్ డి.ఈ రామన్న.

**పనులు ప్రారంభించి నెల రోజుల్లో పూర్తి చేస్తామని హామీ.**



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 27. ప్రజా జ్యోతి** న్యూస్.రిపోర్టర్. శంకర్ అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం.అనంతగిరి గ్రామం నుండి మాలింగ వలస గ్రామం వరకు పంచాయతీరాజ్ శాఖ నిధులతో కొద్ది నెలలక్రితం కాంట్రాక్టర్ రహదారి నిర్మాణపనులు ప్రారంభించారు కొంతమేర పనులు చేపట్టి మధ్యలో పనులు నిలిపివేయడంతో స్థానిక ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడింది. ఏ కారణం చేత పనులు నిలిపివేశారు. కారణాలు వివరించాలని స్థానిక ప్రజలు అనంతగిరి మండల జడ్పిటిసి సభ్యుడు దిసరి గంగరాజును కలిసి కోరారు. జడ్పిటిసి స్పందించి పంచాయతీరాజ్ డి.ఈ రామన్నను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను ప్రజలకు తెలపాలని కోరడంతో అధికారిసోమవారం నాడు రహదారిని పరిశీలించారు. పరిశీలన సమయంలో అనంతగిరి జెడ్పిటిసి గంగరాజు. కూటమి నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జి బాబి. ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు. అనంతగిరి పంచాయితీ మాజీ వైస్ ప్రెసిడెంట్ అర్జున్ తదితరులు ఉన్నారు.ఇంతవరకు జరిగిన పనులకు బిల్లులు చెల్లింపులో జాప్యం ఏర్పడిందని అందువల్ల కాంట్రాక్టర్ కొంత ఆర్థిక ఇబ్బందులకు గురికావడం వల్ల కొంత ఆలస్యం జరిగిందని శాఖా పరంగా బిల్లులు చెల్లింపులు చేసి త్వరలో పనులు ప్రారంభిస్తారని డి. ఈ స్పష్టం చేశారు. రహదారి నిర్మాణం లో ఎటువంటి అవినీతి అక్రమాలు జరగలేదని ప్రజలు అపోహలు పడవద్దని ఒకటి రెండు నెలల్లో రహదారి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు

## ఎన్ఎస్ఈలో 13 కోట్లు దాటిన ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ :** దేశంలో పురాతన స్టాక్ ఎక్స్చేంజ్‌ల్లో ఒకటైన నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్ఈ) పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో రిజిస్టర్డ్ అయిన ఇన్వెస్టర్ల సంఖ్య 13 కోట్లు దాటారని సంస్థ వెల్లడించింది. క్యాపిటల్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతుండటం వల్లనే ఈ కీలక మైలురాయికి చేరుకున్నట్టు తెలిపింది. సెప్టెంబర్ 2025లో 12 కోట్ల మార్క్ దాటిన ఎన్ఎస్ఈ..మళ్లీ ఏడు నెలల తర్వాత మరో కోటి మంది పెరుగడం విశేషం.

# ఉయ్యాలవాడ పోలీసు వారి విజ్ఞప్తి



**నంద్యాల (ఆళ్లగడ్డ) ప్రజాజ్యోతి** ఆళ్లగడ్డ నుండి ఉయ్యాలవాడ మీదుగా జమ్మలమడుగు కు వెళ్లే వాహనదారులకు మరియు జమ్మలమడుగు నుండి ఉయ్యాలవాడ మీదుగా ఆళ్లగడ్డ కు వెళ్లే వాహనదారులకు మరియు ప్రయాణికులకులిఉయ్యాలవాడ పోలీసు వారి విజ్ఞప్తిలి. ఈ నెల మంగళవారం మరియు బుధవారం అనగా 28, 29 తేదీలలో ఉయ్యాలవాడ పట్టణంలో గంగమ్మ తల్లి జాతర కార్యక్రమం జరుగుతున్నది. కావున ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాలను డైవర్షన్ చేయడం జరుగుతుంది. ఆళ్లగడ్డ నుండి పాంపల్లి, ఉయ్యాలవాడ మీదుగా జమ్మలమడుగు వెళ్లే వాహనదారులు దయచేసి దొర్నిపాడు, కోవెలకుంట్ల మీదుగా వెళ్ళవలెను. ఆళ్లగడ్డ నుండి లింగందిన్నె, ఇంజేడు మరియు ఉయ్యాలవాడ మీదుగా జమ్మలమడుగు వెళ్లే వాహనదారులు దయచేసి దొర్నిపాడు, కోవెలకుంట్ల మీదుగా జమ్మలమడుగు కు వెళ్ళవలెను. జమ్మలమడుగు నుండి ఉయ్యాలవాడ మీదుగా ఆళ్లగడ్డకు వెళ్లే వాహనదారులు కోవెలకుంట్ల, దొర్నిపాడు మీదుగా ఆళ్లగడ్డకు వెళ్ళవలెను. అదేవిధంగా వేరే వేరే ప్రాంతాల నుండి గంగమ్మ తల్లి జాతర కార్యక్రమానికి వచ్చే అతిధులు గాని బంధువులు గాని దయచేసి ఉయ్యాలవాడ గ్రామంలోనికి వెళ్లకుండా ఊరి బయట వాహనాల పార్కింగ్ కు కేటాయించిన స్థలాలల్లో మాత్రమే మీ యొక్క వాహనాలు పార్కింగ్ చేయవలెను. దయచేసి ఉయ్యాలవాడ గ్రామస్తులు మరియు ఉయ్యాలవాడకు వచ్చే అతిధులు అందరూ కూడా పోలీస్ వారికి సహకరించి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా మీ వంతు సహకారం అందించాలని కోరుతున్నాము.

## నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ను కలిసి ఏబీఎన్ రాధాకృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ఏప్రిల్ = 27 ప్రజాజ్యోతి** వైఎస్సార్సీపీ నాయకుల భార్యల మీద నీచంగా మాట్లాడిన ఏబీఎన్ రాధాకృష్ణ మీద వెంటనే చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ పోలీసు స్టేషన్ లలో ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదు ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాధాకృష్ణ కు పెళ్లి చేయడానికి సిద్ధంగా ఉన్నాం..కూటమి ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం రోడ్డు ఎక్కారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం రోడ్డెక్కారు. చివరకు ప్రజలు పెట్రోల్,డీజిల్ కోసం రోడ్డెక్కుతున్న ప్రజలు సమస్యలు కనపడడం లేదా ఏబీఎన్ రాధాకృష్ణ. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్న కూడా వైఎస్సార్సీపీ పార్టీ మీద బురద చల్లడానికి మాత్రమే కూటమి ప్రభుత్వానికి పని చేస్తున్న ఏబీఎన్ రాధ కృష్ణ.అనివారు గుర్తు చేశారు ఈకార్యక్రమంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి నంద్యాల పార్లమెంట్ మాజీ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి శిల్పా రవి చంద్ర రెడ్డి కిశోర్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గోన్నారు

# వివో ఏ లకు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి

**కనీస వేతనాలు చెల్లించాలి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలి,**
**కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం సిఐటియు ధర్నా**




**నంద్యాల ఎప్రిల్ = 27 ప్రజాజ్యోతి** వివో ఏలకు పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని శ్రీనిధి ఇన్సెంటివ్స్ బకాయిలు చెల్లించి గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, అభయాసం మహిళా మార్ట్ లో పెట్టిన పెట్టుబడులు పొదుపు మహిళలకు చెల్లించాలని, కోరుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి వివో ఏ యూనియన్ జిల్లా కోశాధికారి భాస్కర్ అధ్యక్షత వహించగా ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి ఏ, తిరుపతయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాల వెంకట్ గార్లు పాల్గొని మాట్లాడుతూ వివోఏలకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, అలాగే సెల్ ఫోన్లు ఇచ్చారు కానీ సిమ్ములు ఇవ్వలేదు అలాగే రీచార్జి కూడా చేయలేదు మరి ఏ రకంగా వర్క్ చేస్తారు అని ప్రశ్నించారు అలాగే కనీస వేతనాలు చెల్లించాలని, శ్రీనిధి ఇన్సెంటివ్స్ బకాయిలు చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలనీ, ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన వివోఏలకు నిలుపుదల చేసిన వేతనాలు చెల్లించాలని మహిళా మార్పులు స్వావలంబన అభయాసం అమౌంట్ను పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలని, 10 లక్షల వరకు వడ్డీ రాయితీలు, చెల్లించాలని 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపులు ఆపాలని, పొదుపు మహిళలకు 10 లక్షల బీమా విధి విధానాలు బహిర్గతం చేయాలని, కోరుతూ ఈరోజు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ నాయక్ సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు శంకరయ్య, మునిస్వామి , శంకర్ పల్లం రాజు కృష్ణారెడ్డి, ఇంతియాజ్, ఎం భాస్కర్ తో పాటు 100 మంది వివోఏలు పాల్గొన్నారు

## రామాపురం మండలం లో పెట్రోల్ డిజల్ కొరత లేదు

**డిప్యూటీ తాహసిల్దార్ కృపావతి.**



**రామాపురం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు రామాపురం మండలం లో 7 పెట్రోల్ బంకులు ఉండగా అందులో ఒక పెట్రోల్ బంక్ మూతవేగా మిగిలిన అన్ని పెట్రోల్ బంకల్లో డీజిల్ పెట్రోల్ ఉందని డిప్యూటీ తాసిల్దార్ కృపావతి అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం డీజిల్ పెట్రోల్ పై విఆర్ఓ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ మండల పరిధిలో భారత్ పెట్రోల్ బంకుల్లో మూడు వేలు డీజిల్. పెట్రోల్ పుష్కలంగా ఉందన్నారు. రిలయన్స్ పెట్రోల్ బంక్ లో 15 వేలు లీటర్లు డీజిల్.1350 పెట్రోల్ ఉందని అలాగే హె చ్ రెండు పెట్రోల్ బంకుల్లో 6వేలు డీజల్ పెట్రోల్ .ఇండియన్ పెట్రోల్ బంక నందు పెట్రోల్ నిలువ ఉందన్నారు.పెట్రోల్ బంకులపై విఆర్ఓ ను పోలీసులను డీజిల్.పెట్రోల్. బంకు లలో అక్రమాలు జరగ కుండా పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## జియో బిబి లో డీజిల్ కొరత లేదు

**ఎవరైనా అక్కడికి వెళ్లి డీజిల్ పట్టుకోవచ్చు**
**ఛానల్ పార్ట్నర్ చంద్రహాస్ రెడ్డి**



**రామాపురం ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణ దృష్ట్యా పెట్రోల్ డీజిల్ కొరత వస్తున్నదని సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమని రిలయన్స్ జియో బిబి లలో డీజిల్ పెట్రోల్ కొరత లేదని 24 గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉంటూ ఎంత అవసరమైతే అంత డీజిల్ . పెట్రోలు పట్టడం జరుగుతుంద నీ ఛానల్ పార్ట్నర్ చంద్రహాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సమీపంలోని జియో బీబీ పెట్రోల్ బంకు వద్ద రామాపురం లక్కిరెడ్డిపల్లి పరిసర ప్రాంతాల వినియోగదారులుకు 24 గంటలు డీజిల్ పెట్రోల్ పడుతున్నందుకు ఆయా ప్రాంతాలవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దయచేసి రాయచోటి లక్కిరెడ్డిపల్లె రామాపురం ప్రాంతాల వారు డీజిల్ పెట్రోల్ కొరత ఉంటే జియో బిబి అనగా రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద నిరంతరం డీజిల్ పడుతున్నారని దయచేసి ఆయా ప్రాంతాల వారు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. డీజిల్ 17 వేల లీటర్లు. పెట్రోల్ 8వేల లీటర్లు అందుబాటులో ఉందని అవసరమైన వాహనదారులు వచ్చి ఎంత అవసరమైతే అంత పట్టించుకోవచ్చు అని తెలిపారు.

# విషాదంలో బొబ్బర కుటుంబం.. పరామర్శించిన కూటమి నాయకులు





**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** మండల టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి బొబ్బర చినరాజు పితృవియోగం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సానుభూతి వ్యక్తం చేశారు. చినరాజు తండ్రి బొబ్బర వెంకటేశ్వరరావు మరణ వార్త తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్. జవహర్, ఆదివారం కొయ్యలగూడెంలోని వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘన నివాళి. ఈ సందర్భంగా కె.ఎస్. జవహర్, స్వర్గీయ వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వెంకటేశ్వరరావు నిరాడంబర జీవితం గడుపుతూ సమాజంలో మంచి గౌరవాన్ని పొందారని, వారి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. తరలివచ్చిన రాజకీయ ప్రముఖులు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోట్టా రామారావు పాల్గొని, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ విషాద సమయంలో రాజకీయాలకు అతీతంగా టీడీపీ, జనసేన, వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చినరాజుకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. పారేపల్లి రామారావు మండల టీడీపీ అధ్యక్షుడు శీలం వెంకటేశ్వర రావు రాష్ట్ర కార్యదర్శి గంగిరెడ్ల మేఘలదేవి రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల రమాదేవి ఏపీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ ఆకుల అరుణ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు మాదేపల్లి శీను జనసేన అధ్యక్షుడు ఆరేటి వీరపండు టౌన్ టీడీపీ అధ్యక్షుడు జారం చాందిని ఏఎంసీ డైరెక్టం వీరితో పాటు ఎస్సీ, ఎస్టీ, ఐటీడీపీ సెల్ అధ్యక్షులు, వాణిజ్య విభాగం ప్రతినిధులు మరియు కూటమి నాయ కులు భారీగా తరలివచ్చి వెంకటేశ్వరరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిం చారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ప్రత్తిపాడు మండలంలో వరి కోత యంత్రాలకు డీజిల్ కూపన్ల పంపిణీ

**తహశీల్దార్ సూర్యప్రభ,ఏవో జోకా అమృత**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధీర ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలంలో వరి కోత యంత్రాలకు అవసరమైన డీజిల్ కూపన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏలూరు గ్రామానికి చెందిన వరి కోత యంత్ర యాజమానికి ఒక్క యంత్రానికి 70 లీటర్ల చొప్పున డీజిల్ కూపన్‌ను తహసీల్దార్ ఎం సూర్యప్రభ మరియు మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత కలిసి సంయుక్తంగా అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ పనులకు అవసరమైన డీజిల్‌కు ఎటువంటి కొరత లేదని,రైతుల అవసరాలకు అనుగుణంగా డీజిల్ సరఫరా అందుబాటులో ఉందని తెలిపారు.అలాగే వరి కోత యంత్రాలు మరియు ఇతర వ్యవసాయ వాహనాలకు డీజిల్ అవసరమైన రైతులు ముందుగా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బందితో కూపన్‌పై సంతకం చేయించుకోవాలని సూచించారు.అనంతరం వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో కూపన్లు పంపిణీ చేయబడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్వో ఈపి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్తిగా నిలిచినలంగుపర్తి ఆశ్రమం పాఠశాల భవనం పూర్తి కోరుతూ ప్రజావాణిలో





**అఎం.పీ.డీవో ఎమ్మార్వోలకు వినతి పత్రం అందజేసిన జై భారత్ పార్టీ నాయకులు చంటి. సోమేల స్వామి. అనంతగిరి మండలం.**

**ఏప్రిల్ 27. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. లంగుపర్తి పంచాయతీ కేంద్రంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణం అసంపూర్తిగా ఉందని భవన నిర్మాణం పూర్తి చేసి గిరిజన విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాలని కోరుతూ జై భారత్ పార్టీ నాయకులు చంటి.స్వామి తదితరులు అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎం.పీ.డీవో ఎమ్మార్వోలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ ఇప్పటివరకు ఐదు సార్లు ప్రజావాణి కార్యక్రమంలో భవన నిర్మాణం పై వినతి పత్రాలు అందజేయడం జరిగిందని నేటికీ స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గిరిజన బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భవన నిర్మాణం పూర్తి చేయాలని కోరారు

## ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్న దస్తగిరిని పరామర్శించిన కాటసాని



**బనగానపల్లె ఎప్రిల్ = 27 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన మాజీ వార్డు మెంబర్ రామచంద్రుడు మరియు 86వ బూత్ కమిటీ కన్వీనర్ చిన్న దస్తగిరి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని వారి స్వగృహాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ పత్తి హిమబిందుకి ఘన సన్మానం

**గుంతకల్లు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** ఇటీవల టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ పత్తి హిమబిందు ని సావిత్రి భాయ్ పూలే మహిళా అధ్యక్షురాలు తోక.భారతి, ఆర్. ప్రవీణ్ కుమార్,బ్రమయ్య, కంభగిరి, రాము, రామన్న, కదిరిప్ప, హరి మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ పత్తి హిమబిందు కి శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.



# వేడంగిలో నేడు వైభవంగా జరగనున్న గోగులమ్మ అమ్మవారి జాతర

**ప్రధాన రహదారి విద్యుత్ తోరణాలతో ముస్తాబు. పాలకొల్లు.**

**ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 27.** పోడూరు మండలం వేడంగి లో కొలువై ఉన్న గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ గోగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఈ నెల 28 రాత్రి నుండి తెల్లవారు జాము వరకూ ఘనంగా జరగనుంది. గోగులమ్మ అమ్మవారికి జాతర జరపటానికి అమ్మవారిని ఈనెల 12న ప్రధాన ఆలయం నుండి గ్రామం లోని పూరి గుడికి తీసుకువచ్చారు.15 రోజుల పాటు నిత్య దూప దీప నైవేధ్యాలు సమర్పించిన అనంతరం 26న అమ్మవారికి కాలువ వద్ద గ్రామ సేవ, 27న గ్రామంలో గ్రామ సేవ జరిపారు , 28 తేదీన రాత్రి గరగల నృత్య ప్రదర్శన వివిధ కళా రూపాల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద కళారూపాలతో తెల్లవారుజాము వరకు జాతర అత్యంత వైభవంగా జరుగుతుంది. 29 న ఉదయం నుండి అమ్మవారి గరగలకు ఇంటింటా మహిళలు హారతులు ఇస్తారు. సాయంకాలం అమ్మవారికి పూరి గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నైవేద్యాలు సమర్పించిన అనంతరం అమ్మవారిని గ్రామ ప్రజలు. గ్రామ ఆడపడుచులు మేళ తాళాలతో ప్రధాన ఆలయానికి ఘనంగా సాగనంపుతారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అమ్మవారి దర్శనం కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆలయం వద్ద పెద్ద ఎత్తున తీర్థం జరుగుతుంది. జాతర సందర్భంగా గోగులమ్మ అమ్మవారి ప్రధానాలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. పూరి గుడి నుండి ప్రధాన ఆలయం వరకూ విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఎంతో వైభవంగా జరుపనున్న ఈ జాతరకు గ్రామానికి చెందిన ఆడపడుచులు, హైదరాబాద్, తదితర ప్రాంతాలలో ఉంటున్న గ్రామ వాసులు ఇప్పటికే తరలి వచ్చారు.. జాతరకు ప్రతి ఇల్లు ఆడపడుచులు,బంధువులు, కొత్త అల్లుళ్ళు కొత్త కోడళ్ళతో కలకలాడుతున్నది. అమ్మవారి జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొలిశెట్టి విశ్వేశ్వరరావు కోట రామారావులు తెలిపారు. జాతర ఆలయ కమిటీ సభ్యులు,



స్థానిక యువత పర్యవేక్షణలో ఘనంగా జరుగుతుందని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు తెలిపారు.

# సిబ్బందిపై వేధింపులకు చెక్ - డాక్టర్ సస్పెన్షన్‌కు సంఘాల హర్షం

**లక్ష్మీపురం పీహెచ్‌సీ ఘటనపై అధికారుల వేగవంతమైన చర్యలకు అభినందనలు**

**జిల్లా కలెక్టర్, ఐటీడీఏ, డీఎంహెచ్ఓలకు కృతజ్ఞతలు తెలిపిన సంఘాలు**




**కూనవరం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం పరిధిలోని లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న సిబ్బందిపై వేధింపుల పరంపరకు ముగింపు పలుకుతూ బాధ్యుడైన డాక్టర్‌పై సస్పెన్షన్ వేటు వేయడం పట్ల ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మరియు ఐఎన్‌టీయూసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కూనవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రెండు మూడు నెలలుగా లక్ష్మీపురం పీహెచ్‌సీలో డాక్టర్ కింది స్థాయి సిబ్బందిని డా. ఎస్. మురళీకృష్ణ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న సిబ్బందిని వ్యక్తిగతంగా దూషించడం, కారణం లేకుండా జీతాలు నిలిపివేయడం వంటి చర్యలు అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు."ప్రజాసేవలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదు. అధికారుల నిర్ణయం సిబ్బందిలో భరోసా నింపింది."అని రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు స్పష్టం చేశారు. అధికారుల చొరవపై ప్రశంసలు..సిబ్బంది సమస్యలను అర్థం చేసుకుని విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకున్నందుకు పోలవరం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, జిల్లా డీఎంహెచ్ఓలకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, ఐఎన్‌టీయూసీ డివిజన్ అధ్యక్షులు డి. శ్రీనివాస్, అసోసియేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి టి. రామకృష్ణ, నాయకులు ఎస్. వెంకటేశ్వర్లు, చిచ్చడి ఝాన్సీ, పి. లక్ష్మి, కె. భీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వినియోగంపై కాకినాడ జిల్లా పోలీసులు పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు





**కాకినాడ జిల్లా ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఎస్పీ జి బిందుమాధవ్ ఆదేశాల మేరకు హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పది ముఖ్య కేంద్రాల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు.రహదారి భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్,వాహన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని,జరిమానాల భయంతో కాకుండా స్వీయ రక్షణ కోసమే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.జిల్లాను ప్రమాద రహితంగా మార్చేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.కాకినాడలోని కల్పన సెంటర్,బాలాజీ చెరువు సెంటర్,టౌన్ హాల్ జంక్షన్,సర్పవరం జంక్షన్, కరణం గారి జంక్షన్,వలసపాకల సెంటర్, పిఠాపురం ఉప్పాడ బస్టాండ్,సామర్లకోట,పెద్దాపురం వేములవారి సెంటర్,కోరింగ మల్లవరం చెక్‌పోస్ట్ వద్ద ఈ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు మైనర్ డ్రైవింగ్ నిషేధం,మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని హెచ్చరించారు.మోడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించి ధ్వని కాలుష్యం సృష్టించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సరైన నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని స్పష్టం చేశారు.ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా జిల్లాను ప్రమాద రహితంగా మార్చవచ్చని పోలీసులు పిలుపునిచ్చారు.

## శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా కడప జిల్లా శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు పదివేల మందికి మజ్జిగ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వైభవంగా జనసేన నేత లోకేష్ వివాహం

**వధూవరులను ఆశీర్వదించిన జనసేన శ్రేణులు**

**గుండాల గ్రామంలో కోలాహలంగా వేడుకలు**



**ఎటపాక, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని ఎటపాక మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఎడ్ల లోకేష్ వివాహ వేడుక సోమవారం మండలంలోని గుండాల గ్రామంలో అత్యంత వైభవంగా జరిగింది. జనసైనికుల కోలాహలం, బంధుమిత్రుల సందడి మధ్య ఈ శుభకార్యం కన్నుల పండువగా నిర్వహించబడింది. ఈ వివాహ వేడుకకు ఎటపాక మండల జనసేన పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులను మండల కమిటీ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అక్షింతలు వేసి, కొత్త జంట నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ మాట్లాడుతూ.. పార్టీలో అత్యంత చురుకైన పాత్ర పోషిస్తున్న లోకేష్ వైవాహిక జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు చూపిస్తున్న ఉత్సాహం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ వివాహ వేడుకలో యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట, ఉపాధ్యక్షులు మొల సతీష్, గోవింద్ వెంకట్, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు మాదాసు రామ, తేజ, ఎడ్ల సాయి, కార్యదర్శి గోడేటి నాగరాజు, సీనియర్ నాయకులు పేరలా వీరయ్యతో పాటు పెద్ద సంఖ్యలో జనసైనికులు, బంధుమిత్రులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుక ఎటపాక మండల జనసేన కార్యకర్తల మధ్య ఉన్న ఐక్యతను, ఆత్మీయతను చాటిచెప్పింది.

## కౌలు రైతులు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి;-

**ఏఓ జిలాన్ బాషా;-**



**హాలహర్వి మండలం ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 27:-** అర్హత కలిగిన రైతులు నూతన కౌలు కార్డులు పొందేందుకు వీఆర్వో లు,విఏఏలను కౌలు రైతులు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఏఓ జిలాన్ భాష అన్నారు.సోమవారం హలహర్వి మండలం కేంద్రంలోని బేవినహాల్, శిరగాపురం, కోక్కరచెడు గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించి కౌలు రైతులకు కర పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు కార్డులు ఉండడంవల్ల ప్రభుత్వ రాయితీ, పంట రుణాలు బీమా పొందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఎపిఎఐయంయస్ యాప్‌పై అవగాహన:- రైతులకు సాగులో సాంకేతిక సహాయం అందించేందుకు రూపొందించిన( ఎపిఎఐయంయస్ ) ఫార్మర్ యాప్ ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం గురించి రైతులకు వివరించారు.ప్రతి రైతు ఈ యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా పంటల సాగు సమాచారం, వాతావరణ హెచ్చరికలు మరియు ప్రభుత్వ సలహాలను నేరుగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితర నాయకులు ,మరియు గ్రామ తలారులు , రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి

**సి. ఐ. గోపాలకృష్ణ**




**చింతూరు.ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి** ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని చింతూరు సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. అలాగే హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని ద్విచక్ర వాహనదారులకు, ఇతరులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే సాధ్యమైనంత ఎక్కువ శాతం హెల్మెట్ ప్రాణాలు కాపాడుతుందని పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం చట్టి జంక్షన్లో ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేనిదే, లైసెన్సు లేనిదే డ్రైవింగ్ చేయరాదని అలా చేయటం నేరమని పేర్కొన్నారు. హెల్మెట్ ధరిస్తే 90 శాతం మరణాలు సంభవించకుండా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని సీఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి, తాము ఈ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు తమ వద్దకు వస్తే డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడానికి సహాయపడతామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ తోపాటు, ఎస్సై సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి అర్జీకి పరిష్కారానికి శ్రద్ధ చూపాలి - తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు,ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి )** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారానికి శ్రద్ధ చూపాలని తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు.సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. నాణ్యతతో పాటు నిర్దేశించిన సమయంలోగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణయ్య, పంచాయతీ రాజ్ ఎఈ సుబ్రహ్మణ్యం,ఆర్డబ్లుఎస్ ఎఈ శివకుమార్, ఎపిఓ లక్ష్మి నారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ద్రౌపదీ కళ్యాణం





**రామాపురం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** రామాపురం మండల కేంద్రమైన రామాపురంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న మహాభారత యజ్ఞంలో అత్యంత పవిత్రమైన ఘట్టం ద్రౌపదీ కళ్యాణం ఈరోజు మహాభారత యజ్ఞంలో ద్రౌపతి కళ్యాణ ఘట్టం అత్యంత వైభవంగా జరిగింది ద్రౌపతి మాత తరపున మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి వారి సతీమణి వీర కుమారి పాండవుల తరఫున ఎర్రపు రెడ్డి అశోక్ కుమార్ రెడ్డి వారి సతీమణి రాధికలు ద్రౌపది కళ్యాణం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలే కాకుండా మండలంలో నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఆ ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుందన్న ఉద్దేశం ప్రజల్లో బలంగా ఉంది వర్షాలు బాగా పడి పంటలు బాగా పండి ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నది ప్రజల నమ్మకం మహాభారత యజ్ఞం 18 రోజులపాటు మహాభారతంలోని 18 ఘట్టాలు ఒక్కొక్క రోజు ఒక్కొక్క ఘట్టాన్ని హరికథ రూపంలో తిరుపతికి చెందిన ఏ శారద తబలా సోమశేఖర్ హార్మోని సుదర్శన్ వయోలిన్ హేమ కుమార్ లు ప్రజలకు వివరిస్తారు అలాగే మహాభారతాన్ని పౌరాణిక నాటకాల రూపంలో రాత్రుల సమయాల్లో ప్రజలకు వివరిస్తారు పౌరాణిక నాటకాలు అంతరించిపోతున్న దృశ్య అక్కడక్కడ ఇలాంటి పౌరాణిక నాటకాలు ఘట్టాలు ప్రజలకు వివరింప చేయడం ఎంతో ఆనందదాయకమని పలువురు ప్రజల అభిప్రాయపడ్డారు మహాభారత యజ్ఞంలో వచ్చిన వారికి మహాభారత కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం జరుగుతూనే ఉంది సభ్యులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి తో పాటు ప్రసాద్ రెడ్డి దామోదర్ నాయుడు భక్తవత్సల రెడ్డి సుబ్బారెడ్డి నాగబసిరెడ్డి తదితరులు మహాభారత యజ్ఞంలో తగిన సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# డీజిల్ పెట్రోల్ కొరతలను తీర్చాలని సిపిఎం ధర్నా




**గుంతకల్లు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** పెట్రోలు, డీజిల్ కొరతను పరిష్కరించాలని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న పెట్రోల్ బంక్ వద్ద సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కు తీవ్ర కొరత ఏర్పడింది. గత కొన్ని రోజులు గా మొదలైన ఈ కొరత శని, ఆదివారాల్లో తీవ్రమైంది. ఇంధ న కొరతతో రాష్ట్రంలో అనేక చోట్ల పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. డిమాండ్కు తగ్గ సరఫరా లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తం గా చాలాచోట్ల బంకులు మూతపడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్టాక్ ఉన్న బంకుల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడ్డ పరిస్థితి నెలకొంది. పనులు మానుకొని సైతం గంటల తరబడి పడిగాపులు కాశారు. స్టాక్ ఉన్నచోట కూడా పరిమితంగానే విక్రయా లు జరిగాయి డిమాండ్కు తగ్గట్టుగా ఆయిల్ కంపెనీల నుంచి బంకులకు సరఫరా రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ సరఫరా లేక 421 బంకులు మూతప డ్డాయని ప్రభుత్వం చెబుతుం టే పెట్రోల్ బంకు ఓనర్స్ అసోసియేషన్ మాత్రం సుమారు 1,500 వరకు మూతపడ్డాయని చెబుతోంది. ఇంధన కొరత వల్ల వాహనదా రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా సరుకు రవాణా చేసే వాహనా లు డీజిల్ కోసం వారి దగ్గరలో ఉన్న పెట్రోల్ బంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితులు వల్ల నాలుగు రోజుల్లో చేరాల్సిన సరుకు రవాణా లారీలు 6 రోజులకు చేరుతున్నాయని దీనివలన వ్యాపారాలలో కూడా నష్టాలు వస్తున్నాయని వ్యాపారవేత్తలు అంటున్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ కంపెనీ లతో మాట్లాడి ప్రజలకు పెట్రోల్ డీజిల్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కసాపురం రమేష్, సురేంద్ర, పట్టణ కమిటీ సభ్యులు శాష,వెంకీ,ఈరన్న, రామయ్య, ప్రసాద్. భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు శివ మరియు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలతో చెలగాటం ఆడొద్దు

- పెట్రోల్ ,డీజిల్ కొరత తో అల్లాడుతున్న ప్రజలు
- నో స్టాక్ బోర్డులతో దర్శనమిస్తున్న పెట్రోల్ బంకులు
- జోస్యం చూస్తున్న కూటమి ప్రభుత్వం
- రాష్ట్రం లో పెట్రోల్ ,డీజిల్ కొరత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం
- వైఎస్సార్సీపీ జిల్లా మహిళా కార్యదర్శి కోట తేజావతి

**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ కోసం సామాన్య ప్రజలు బారులు తీరడం, అనేక బంకులు మూతపడటం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని వైఎస్సార్సీపీ జిల్లా మహిళా కార్యదర్శి కోట తేజోవతి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ "కృత్రిమ కొరత"కు పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని వారు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు.అంతర్జాతీయ కారణాలు చెబుతూ తప్పించుకోవడం సరికాదని, పొరుగు రాష్ట్రాల్లో లేని కొరత కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కోతల సమయం కావడంతో డీజిల్ దొరక్క రైతులు అల్లాడిపోతున్నారని, పొలాల్లో యంత్రాలు ఆగిపోయి వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలోనే అత్యధిక వ్యాట్ వసూలు చేస్తూ ఏపీ ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం, ఇప్పుడు కనీసం ఇంధనం కూడా అందుబాటులో ఉంచలేకపోవడం దారుణమని విమర్శించారు.ఏది చమురు కంపెనీలకు చెల్లి ంచాల్సిన బకాయిలు లేదా డీలర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనివల్ల సామాన్య వాహనదారుల సమయం, డబ్బు వృధా అవుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి, వెంటనే చమురు సంస్థలతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి, యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రానికి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం





సరుబుజ్జిలి ,ప్రజాజ్యోతి న్యూస్ : సరుబుజ్జిలి మండలం కొత్తకోట గ్రామంలో ఎంపీటీసీ సురవరపు సింహాచలం కుటుంబాన్ని మాజీ స్పీకర్ ,వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు. సురవరపు సింహాచలం అన్నయ్య అప్పారావు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని సోమవారం నాడు తమ్మినేని పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం దాసరిపల్లెలో ఇటీవల హత్యకు గురైన టీడీపీ నాయకుడు శ్రీనివాస్ కుటుంబాన్ని సోమవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ముందుగా స్వర్గస్తులైన శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తూ, నిందితులకు తగిన శిక్ష పడేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే, శ్రీనివాస్ కుమారుడికి ఉద్యోగం కల్పించేందుకు తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.టీడీపీ పార్టీ తరఫున బీమా మొత్తం అందేలా పార్టీ కేంద్ర కార్యాలయంతో ఫోన్ లో మాట్లాడి త్వరగతిన బీమా మొత్తం వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మరియు తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ పై అసత్య ప్రచారాలు నమ్మవద్దు : తహసిల్దార్ రమాదేవి



**గుంతకల్లు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** పెట్రోల్, డీజిల్ దొరకదన్న అపోహతో అవసరానికి మించి కొనడం వల్ల కొరత ఏర్పడిందని లేనిపక్షంలో అన్ని విధాలుగా ఇంధనం సమృద్ధిగా ఉందని, పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని తాసిల్దార్ రమాదేవి తెలిపారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో ఆయా పెట్రోల్ బంకులలో రోజువా రీగా కొనుగోలు అయ్యే ఇంధ నం ఆధారితగా ఇండెంట్ డిమాండ్ చేస్తూ తెపించుకోవ డం పారిపాటిగా వస్తుందన్నా రు. కానీ గత నాలుగు రోజుల నుండి అంతర్జాతీయ యుద్ధా లను దృష్టిలో ఉంచుకొని సోషల్ మీడియాలో కొందరు ప్రజలలో భయాందోళనలు నిలిపినన్నారు. ఈ కారణంగా సాధారణ కొనుగోలు కంటే అత్యధికంగా కొనుగోలు పెరగడంతో సమతుల్యం దెబ్బతినిందన్నారు. ప్రజలు భయాందోళనలకు గురి కావడం వల్లనే ఇటువంటి చర్య జరిగిందన్నారు. పట్టణంలో ఉన్నటువంటి 12 ఫీలింగ్ కేంద్రాలలో ఈరోజు సాయంకాలంలో పు ఎటువంటి ఇబ్బందులు లేకుండా డీజిల్ పెట్రోల్ అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రేపు నెల మూడవ తేదీ నుండి డీజిల్ పెట్రోల్ పై 20 నుండి 40 రూపాయల వరకు వేస్తామన్నటువంటి ఆసత్య ప్రచారాలు కూడా అబద్ధమన్నారు. ఈ కారణం కూడా కొంతమంది అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేయడం వల్ల కొంత సమస్య వెలబడిందన్నారు. కొందరు పెట్రోల్ బంక్ యజమానులు తమ దగ్గర నిలువ ఉంచుకొని ఎక్కువ రేటుకి అమ్మడానికి సిద్ధంగా ఉన్నారని అడిగిన విలేకరుల ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ ఆన్లైన్ ద్వారా ప్రతి గంటకి ఇన్ఫర్మేషన్ కోసం రెవెన్యూ, పోలీస్ టీం ని ఏర్పాటు చేసి ఆయా పెట్రోల్ బంకులను తనిఖీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గతంలో మాదిరిగా ఇండెంట్ తప్పుదోవ పట్టించే అవకాశం లేనేలేదని ప్రజలు అపోహలకు గురికాకుండా విలేకరుల ముఖంగా తెలిపారు.

## మే డే పోస్టర్లు విడుదల చేసిన ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బి. సురేష్




**గుంతకల్లు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగినది. అమెరికా దేశంలో చికాగో నగరంలో 140 సంవత్సరాల క్రితం అక్కడి ప్రభుత్వానికి పెట్టుబడిదారు వర్గాలకు వ్యతిరేకంగా రక్తార్పణం అర్పించి కార్మికులు సాధించుకున్న 8 గంటల విధానాన్ని హక్కులను సౌకర్యాలను నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారు లకు బహుళ జాతి కంపెనీ లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకుని వచ్చి కట్టు బానిసలుగా చేయడం జరుగుతున్నది. దీనివలన కార్మికులు యాజమాన్యం దయాదాక్షణలమీద ఆధారప డి పనిచేయాలి. మెజార్టీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటి ఉద్యోగ భద్రత ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్స్ గ్రేషియా తదితర సౌకర్యాలను కోల్పోయే పరిస్థితి ఉన్నది. కార్మికులకు యాజమాన్యాలు పై సౌకర్యా లు ఇవ్వకుండా ఉన్నప్పుడు కోర్టులకు పోయే పొందే అవకాశం ఉండదు. కాబట్టి కార్మికులు మే డే కార్మికుల పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా లేబర్ కోడ్లను రద్దయ్య వరకు పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రామ్ దాస్, జిల్లా కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి, జిలాన్, సత్తార్, షేక్షావలి భాషా పి డి ఎస్ యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ భరత్ సాయి గోపి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా వి ఓ ఏ లకు మొబైల్స్ పంపిణ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కె. విజయమ్మ గారి చేతుల మీదుగా నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో పనిచేస్తున్న 189 మంది గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు (ఖూూ) శాంసంగ్ మొబైల్ పరికరాల పంపిణీ ఘనంగా జరిగింది. స్థానిక వెలుగు మహిళా మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, మహిళలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంకల్పంతో ఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది వీఓఏలకు రూ. 5.20 కోట్ల వ్యయంతో మొబైళ్లు పంపిణీ చేయడం మహిళల పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. డ్వాక్రా మహిళలు డిజిటల్ లావాదేవీల్లో పారదర్శకత సాధించాలని, 'మన డబ్బు - మన లెక్కలు' అనే లక్ష్యంతో ఈ సాంకేతికతను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోపవరం మరియు అట్లూరు మండలాల మహిళా వ్యాపారవేత్తలకు 'ఎగ్ కార్ట్'లను పంపిణీ చేశారు. అలాగే, ఎస్ బి వి ఆర్ ట్రస్ట్ తరపున పాల్గొన్న 189 మంది మహిళలకు శ్రీమతి విజయమ్మ గారు స్వయంగా చీరలు, తాంబూలాలు అందజేసి వారిని ఆశీర్వదించారు. మహిళల ఆర్థిక, డిజిటల్ సాధికారత కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోసన్న, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగారెడ్డి అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పాపు దీపు మల్లికార్జున్ రెడ్డి బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజి వేముల రామచంద్రారెడ్డి, స్టేట్ ముస్లింమైనారిటీ మాజీ డైరెక్టర్ బిగ్బాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరసింహనాయుడు పి ఆర్ పి బాషా కలసపాడు మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి గోపాల్ రెడ్డి రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ బద్వేల్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఏడు మండలాల ఏపీఎంలు, వెలుగు ప్రాజెక్ట్ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకులను పరిశీలించిన ఈ డి టి కేశవరెడ్డి




**గుంతకల్లు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** సోషల్ మీడియాలో గల్ఫ్– అమెరికా దేశంలో జరుగుతున్న యుద్ధంలో భాగంగా భారతదేశంలో ఏందనాకొడుతా వస్తుందని ఆవాస్తిక ప్రచారాలను సరి కాదంటూ ఈడిటి కేశవరెడ్డి తెలిపారు. సోమవారం అక్రమంగా, పెట్రోల్, డీజిల్ నిల్వ ఉంచారన్న ఆరోపణల తో తహసిల్దార్ ఆదేశాల మేరకు ఆయన పలు పెట్రోల్ బంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు గుల్ఫరోజ్ ఫిల్లింగ్, వెంకటేశ్వర ఫిల్లింగ్, భవాని ఫీలింగ్, దేవి దేవేంద్ర ఫిలిం స్టేషన్లోనూ పరిశీలించడం జరిగిందన్నారు. గుంతకల్లు లోని మొత్తం 12 ఫీలింగ్ స్టేషన్లో రెండు మాత్రమే మూతపడ్డాయని, అవి కూడా సాయంత్రం లోపుగా ప్రజా పంపిణీకి సిద్ధమవుతాయి అన్నారు. ఆయా ఫీలింగ్ స్టేషన్లో ఎన్ని గంటలను ఆయన పరిశీలించి, నిర్లక్ష్యంగా ఉన్న యాజమా న్యాన్ని ఆయన మందలిం చారు. ప్రతి గంటకి ఇండెంట్ పంపాలని లేనిపక్షంలో తహసిల్దార్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయా బంకల యాజమాన్యా లను హెచ్చరించారు.

## హాఫ్ సారి వేడుకలలో


**సిరిపురం తెజేశ్వరరావు దంపతులు.**

**తేది. 27/04/2026.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :–** యం. నరేష్. పాతపట్నం ఈరోజు రాజమండ్రి యస్ విపిసి యస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పెద్దలు, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారి మనవరాలి హాఫ్ సారీ వేడుకకు హాజరై, కుమార్తె ప్రణవి ని ఆశీర్వదించిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు , పాతపట్నం నియోజకవర్గ బి ఎల్ ఎ 1 ఇంచార్జ్ సిరిపురం త్రివేణి .

## దువ్వూరు లో...ఉచిత వడుగులు కార్యక్రమం



**దువ్వూరు, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల కేంద్రంలో శ్రీ హజరత్ మహబూబ్ సుబహాని ( దస్తగిరి స్వామి ) అహలే సున్నత్ వల్ జమాత్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వడుగులు ( ఖత్నా ) చేస్తున్నట్లు సోమవారం దర్గా కమిటీ వారు తెలిపారు.మండలంలోని ముస్లిం,దూదేకుల సోదురులుష్ట్ర ఎవరైనా వడుగులు చేయించుకోవాలని వారు ఈ నెల 30వ తేది వరకు ఈ నెంబర్లకు 7981902385,9951211031 ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.డాక్టర్ అమీర్ సహకారంతో ఉచిత వడుగులు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కృత్రిమ కొరతకు కట్టడి - రంగంలోకి కలెక్టర్



**బాపట్ల ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పెట్రోలు, డీజిల్ పై కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఆందోళనకు గురి చేయరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ స్పష్టం చేశారు. సోమవారం కారంచేడు, చీరాల మండలాల్లోని ఐదు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితిని సమీక్షించారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కొరత ఆరోపణలను ఆయన ఖండిస్తూ, బంకుల వద్దకు వచ్చిన ద్విచక్ర వాహనదారులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు. పెట్రోలు, డీజిల్ అందుబాటులో ఉన్నాయా, ఎవరైనా అదనపు ధరలు వసూలు చేస్తున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. ఎక్కడైనా అక్రమాలు గమనిస్తే వెంటనే కలెక్టరేట్‌కు సమాచారం అందించాలని సూచించారు. బంకులలో నిల్వలు, సరఫరా, విక్రయాల విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కారంచేడు మండలంలోని హెచ్‌పి, నయారా బంకులు, చీరాల పట్టణంలోని హెచ్‌పి మరియు భారత్ బంకులను తనిఖీ చేశారు.జిల్లా ప్రజలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులోనే ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. సరఫరా వాహనాలను జీపీఎస్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందకుండా సాధారణంగా ఇంధనం వినియోగించుకోవాలని సూచించారు.ఈ తనిఖీల్లో చీరాల ఆర్డీఓ టి. చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, తహసీల్దార్లు

## వరి కోత మిషన్లకు కూపన్ల ద్వారా డీజిల్ పంపిణీ- తహసీల్దార్ కుశరాజు,ఎంపీడీఓ రామరాజు వర్మ

**-రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్న అధికారులు**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గంలో పెట్రోల్ కొరత రోజురోజుకు అధికమవుతున్న నేపథ్యంలో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నారు.ఈ పరిస్థితిని నియంత్రించేందుకు స్థానిక ఎమ్మార్వో కుశరాజు,ఎంపీడీవో రామరాజు వర్మ,పోలీస్ శాఖ సిబ్బంది కలిసి పెట్రోల్ బంకుల వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నియోజకవర్గంలో పెట్రోల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని స్పష్టం చేశారు.అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడం వల్ల అనవసరమైన గందరగోళం ఏర్పడుతోందని వారు సూచించారు.ముఖ్యంగా రైతులకు హార్వెస్టింగ్,వరి కోత పనులకు అవసరమైన డీజిల్‌ను ప్రతి రైతుకు అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ప్రజలు పెట్రోల్,డీజిల్ కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు.

## పొందూరు లో భూ మాతా పరిరక్షణ ఉద్యమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో మండల వ్యవసాయ శాఖా అధికారి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో భూ మాతా పరిరక్షణ ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూ సార పరీక్షలు ,ఎరువులు సమతుల్యంగా ఎరువు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ .డి. ఏ సి. హెచ్ వెంకట రావు ముఖ్య అతిథిగా పాల్గొని సమతుల్యంగా ఎరువులు వాడవలసిన ఆవశ్యకత గురించి వివరించారు. సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టి సమతుల్య పోషకాలను అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు ,ఆరోగ్యాన్ని ,పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఏ. ఓ వై సురేష్ , ఏ.ఈ. ఓ పి ప్రవీణ్ ,రైతు సేవా కేంద్రాల సహాయకులు ,రైతులు పాల్గొన్నారు

# ఎం ఆర్ వ్యాక్సిన్ వల్ల సంపూర్ణ ఆరోగ్యం

## – కోటవీధి వైద్యాధికారి సౌమ్య

**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** మీజిల్స్ రూబిల్లా వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల అమ్మవారు గవదబిల్లలు రాకుండా సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చని కోటవీధి వైద్యాధికారి పట్టణంలోని కోటవీధి యుపిహెచ్సి పరిధిలోనున్న అభరావతి వీధిలోని అంగన్వాడి సెంటర్ లో ఎం ర్ వ్యాక్సిన్ కార్యక్రమం సోమవారము స్పెషల్ క్యాంపు జరిగినది ఈ సందర్భంగా వైద్యాధికారి సౌమ్య మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ 10 నెలల నుంచి 12 నెలలోపు మొదటి డోసు 16 నెలల నుండి 24 నెలల వరకు రెండవ డోసు పిళ్ళలకు వేయించాలన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించడం వల్ల అతిసార వ్యాధి,నిమోనియా, రాకుండా ఉండడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు. ఈ వ్యాక్సిను ఈనెల నుండి అక్టోబర్ వరకు మూడు విడతలగా జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఈ వ్యాక్సిన్ పిల్లలకు తప్పకుండా వేయించాలని అన్నారు.ఉష్ణోగ్రత లూ రోజురోజుకు పెరుగుతున్నంధున ప్రజలు ఉదయం 10 గంటల లోపు పనులు ముగించుకొని ఇళ్లకి చేరుకోవాలని అలాగే ఐదు గంటల తర్వాతనే బయట పనులు చూసుకోవాలన్నారు వైద్య సిబ్బందిచే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబటులో వుంచడం జరిగింది అన్నారు కాబట్టి అందుబాటులో ఉన్న ఏఎన్ఎం , ఆశాల వధ ఓఆర్ఎస్ తీసుకోవచ్చునరు . హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమలు పుట్టకుండ కుట్టకుండా అనే నినాదం తో పని చేస్తున్నామన్నారు ప్రతి ఇంటింటిని సందర్శించి లార్వా సర్వే ఫీవర్ సర్వే చేస్తున్నామన్నారు.అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ప్రవేట్ ఆసుపత్రిలో వేల రూపాయల ఖర్చు పెట్టుకోవద్దన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి ఆశ జయలక్ష్మి ప్రజలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

## గుంతకల్ ఆర్డీవో, గుంతకల్లు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ని కోరిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరిప్రసాద్ యాదవ్

**గుంతకల్లు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ధోని ముక్కలు రోడ్డులో గల ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి అని సోమవారం ఆర్డీవో కార్యాలయం నందు గుంతకల్లు ఆర్డిఓడ గుంతకల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఏబివిఏస్ బి శ్రీనివాస్ ని గుంతకల్లు రెవిన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా ఎస్.హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ధోని ముక్కల రోడ్డు ఇందిరమ్మ కాలనీ టిడ్కో బిల్డింగులు దగ్గరలో చుట్టుపక్కల నివాసముంటు న్న వారిలో అనేక మంది ఎస్సీ. ఎస్టీ. బీసీ మైనార్టీ వారేనని సరైన వసతులు లేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటు న్నారని ముఖ్యంగా వీధి దీపాలు నివాసమున్న దగ్గర కాకుండా మరోచోట లైట్లు వెలగడం రాత్రి వేళలో పాములు, తేళ్లు విషపూరిత మైనటువంటి సంచరించడం జరుగుతుంది. అలాగే కాలనీలో చీకటి పడ్డాక కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించడానికి ఈ ప్రాంతానికి వస్తుంటారు దీని వల్ల ప్రజలు ప్రాణాలు గుప్పె ట్లో పెట్టుకొని జీవిస్తున్నారని, అలాగే ఇంటింటికి మంచినీటి సరఫరాకు ట్యాప్ కనెక్షన్ లు లేకపోవడం ప్రధాన సమస్య , ప్రస్తుతానికి కాలనీలో అక్కడక్కడ మినీ సిమెంట్ ట్యాంకులు ఉన్నప్పటికీ అందులో నీళ్ల లేకపోవడం దాని పక్కనే ఉన్న మోటార్లను రిపేరులో ఉండడం మినీ సిమెంట్ ట్యాంక్ ఉన్న నిరుపయోగంగా ఉండడం. అలాగే పారిశుద్ధ్య కార్మికులు కాలనీ శుభ్రపరచడానికి రాకపోవడం వల్ల ఇంటి వద్ద చెత్తాచెదారం పారిపోసు కోవడం జరుగుతుంది. సిసి రోడ్లు లేకపోవడం డ్రైనేజీ కాలువలు లేకపోవడం రకరకాలుగా ఇబ్బందులు గురవుతున్నారు.చాలామంది ఇల్లు నిర్మించుకున్నప్పటికీ సరైన వసతులు లేకపోవడం వల్ల పట్టణంలోనే బాడుగ ఇండ్లలో జీవనం కొనసాగిస్తు న్నారని, సమస్యలు పరిష్క రించి ప్రజలకు సహాయపడా లని ఆర్డీవో ని కోరడం జరిగింది.



# మహాభారతం నందు జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**రామాపురం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** మహాభారతం ఒక పురాతన భారతీయ ఇతిహాసం అని కొనియాడారు నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు..రామాపురం మండలం కేంద్రంలోని నల్లగుట్టపల్లికి చెందిన రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాభారతం కార్యక్రమంలో ఆయన అతిథిగా హాజరై మండల టిడిపి శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సైన్స్ కాలంలో ను మహాభారతం కు ఎంతో ప్రాధాన్యత. సంతరించు కొందన్నారు. సంప్రదాయాలు, వ్యక్తిత్వం,భక్తి భావం పెంపొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం అన్నారు. మండల టిడిపి నాయకులు మహాభారతం నందు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నదానం చేసిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి,రమేష్ రెడ్డి, ఆగ్రో వెంకట్రామిరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి , రంగా రెడ్డి,సహదేవరెడ్డి,శివారెడ్డి, శివయ్య మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా 4644వ జయంతి ఉత్సవాలు





**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** పోలవరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ చక్ర సహిత శ్రీ నగరేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారి 4644వ జయంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల వివరాలను ఆలయ అర్చకులు పైడిపల్లి ఫణి కుమార్ శర్మ భక్తులకు వివరించారు. విశేష పూజా కార్య క్రమాలు జయంతి ఉత్సవాల సంద ర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి కింది విశేష పూజలు నిర్వహించారు. మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం మరియు పంచామృత అభిషేకాలు. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం. శాస్త్రోక్తంగా నిర్వహించిన నిరాజనం మరియు మంత్రపుష్ప సేవలు. భక్తుల కోలాహలం – నైవేద్యాల సమర్పణ ఈ వేడుకలో భాగంగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. విశేషంగా: మహిళలు తమ స్వహస్తా_లతో తయారు చేసిన 108 రకముల పిండివంటలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణతో మారుమోగింది. ఈ కార్య క్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఉత్సవాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ ఎంప్లాయిస్ సొసైట







**రాయచోటి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ ఎంప్లాయిస్ సొసైటీ మహిళా అధ్యక్షురాలిగా శ్రీమతి దివిటీ పద్మ యాదవ్ గారిని నియమించిన సందర్భంగా, ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సొసైటీ ఫౌండర్ ఢ రాష్ట్రఅధ్యక్షులు శ్రీ డి. వెంకటేశ్వర్లు యాదవ్ గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రమేష్ యాదవ్ గారికి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జి. పుల్లయ్య యాదవ్ గారికి, అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు మరియు యాదవ ఉద్యోగస్తులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, యాదవ సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సమాజానికి ఎదురయ్యే ప్రతి సమస్యకు ధైర్యంగా ఎదురొడ్డి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ దిశగా అందరి సహకారం కోరారు.

## శ్రీ వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రామాపురం ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** రామాపురం మండలం,రాచపల్లి గ్రామంలోని వడ్డేపల్లిలో శ్రీ శ్రీ వినాయక స్వామి ఊరేగింపు మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవాలయాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. నూతన ఆలయ నిర్మాణంతో గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి,చెన్న కృష్ణా రెడ్డి,లయన్ మహమ్మద్ మరియు మండల టిడిపి నాయకులు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐపీఎల్ బెట్టింగ్ ముఠాలపై పోలీసుల మెగా దాడులు



**బాపట్ల ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలపై బాపట్ల పోలీసులు గట్టిగా కట్టడి ప్రారంభించారు. ప్రత్యేక పోలీస్ బృందాలతో నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో 42 మందిని అరెస్ట్ చేసి, రూ.51,400 నగదు, 25 మొబైల్ ఫోన్లు, ఒక కారు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ వెల్లడించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, ఈపూరుపాలెం, వేటపాలెం, చీరాల 2వ పట్టణం, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో బెట్టింగ్ ముఠాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గతంలో బెట్టింగ్‌లకు పాల్పడిన వారిపై నిఘా ఉంచినట్లు చెప్పారు. ఆదివారం నిర్వహించిన సంయుక్త దాడుల్లో చీరాల రూరల్, వేటపాలెం, చెరుకుపల్లి, చీరాల 2 టౌన్ ప్రాంతాల్లో బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాలను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. ఈపూరుపాలెంలో 12 మంది వద్ద రూ.8,000 నగదు, 12 ఫోన్లు, వేటపాలెంలో 15 మంది వద్ద రూ.3,400 నగదు, 7 ఫోన్లు, చీరాల 2టౌన్ పరిధిలో 10 మంది వద్ద రూ.40,000 నగదు, 6 ఫోన్లు, ఇన్నోవా కారు (ఏపీ 30 ఏఏ+ 4393), యాక్టివా స్కూటీ (ఏపీ27దీఖ 2483) స్వాధీనం చేసుకున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లపై ఫేవరెట్, హిట్టింగ్, ఫ్యాన్సీ బెట్టింగ్‌లను వాట్సాప్, ఫోన్ కాల్స్ ద్వారా నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ప్రధాన బుకీలు ఇతర రాష్ట్రాల్లో ఉండగా, వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. యువత సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో బెట్టింగ్‌లకు ఆకర్షితులవుతున్నారని, దీంతో అప్పులు చేసి నేరాలకు దారి తీసే ప్రమాదం ఉందని ఎస్పీ హెచ్చరించారు. క్రికెట్‌ను కేవలం వినోదంగా చూడాలని, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్, యాప్‌లు లేదా ప్రత్యక్షంగా బెట్టింగ్ ఆడటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, చీరాల డీఎస్పీ ఎండి. మొయిన్, సీఐలు ఏ. శశికుమార్,ఆర్ రాంబాబు,తదితరులు, ఎస్ఐలు ఏ. చంద్రశేఖర్, పి. జనార్ధన్, అలాగే బాపట్ల, చీరాల రూరల్, చెరుకుపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించా లని వైకాపా ఆధ్వర్యంలో గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ కి వినతి



**గుంతకల్లు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గుంతకల్లు మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనే యులు, వైకాపా పట్టణ అధ్యక్షులు ఎం.డి.యర్ ఖలీల్ మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీరు కలుషితమై దుర్వాసనతో వస్తున్నాయి పుర ప్రజలంద రూ ఆ నీరును త్రాగడానికి వాడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తేలపడం జరిగింది. గుంతకల్లు పట్టణంలోని 37 వార్డుల్లో కూడా మురికి కాలువల క్లీనింగ్ కార్యక్రమం సరిగా జరగడం లేదని దాని మీద దృష్టి సారించాలని, ఎండ ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ప్రధాన కూడలిల లో ప్రజల సంక్షేమం కోరుతూ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, పార్కులలో మౌలిక వసతులు కల్పించాలని. ప్రవేట్ నెట్వర్క్ కంపెనీలు పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ గుంతలు తవ్వి పెద్దపెద్ద రాళ్లను రోడ్ల మధ్య లో ఏర్పాటు చేయడం జరిగింది. దానివల్ల ప్రజల అసౌకర్యంగా భావిస్తున్నారు కాబట్టి దానిని వెంటనే తొలగించవలసిందిగా తెలపడం జరిగింది. పట్టణంలో వార్డు ల యొక్క విభజన పారదర్శకంగా జరగాలని కోరడం జరిగింది. పై కనబరిచిన సమస్యలను రెండు వారాలలోగా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని లేనియెడల వైఎస్సార్ సీపీ పెద్ద ఎత్తున ఉద్యమ ఆందోళ న కార్యక్రమాలు చేపడతామ ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజి కౌన్సిలర్లు మున్సిపల్ వింగ్ నియోజక వర్గ అధ్యక్షుడు కే లింగన్న, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు చాంద్ బాషా, సీనియర్ నాయకులు నూరు నిజామి, ఎస్సీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు సాయి పోగు వీరేష్ , ఎస్టీసెల్ నియోజకవర్గం అధ్యక్షుడు కొనకొండ్ల అంజి ,యువజన నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ బాసిద్ నియోజకవర్గ గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు హాజీ, పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎం.రేమన్, ఎస్సీ సేల్ పట్టణ అధ్యక్షుడు నల్లన్న, పట్టణ సంస్కృతిక కళావిభాగం అధ్యక్షుడు ఎల్లప్ప, పట్టణ మున్సిపల్ విభాగం అధ్యక్షుడు శేఖర్, పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు తిమ్మప్ప, బోయ వీరన్న,పట్టణ కార్యదర్శిలు జాన్ , కరీం ఖాన్ వార్డ్ఇన్చార్జి లు మరియు నాయకులు పరశురాముడు, మమ్మద్ హుస్సేన్ ,రంగారెడ్డి రామాంజ నేయులు, మల్లీ ,అంతోని, సుబ్బారావు,భాష, వెంకటేష్ రామాంజి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్చూరులో పెట్రోల్ బంక్‌లపై ఆర్డీవో తనిఖీలు



**బాపట్ల ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంక్‌లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బాపట్ల ఆర్డీవో గ్లోరియ పర్చూరు మండలంలోని శ్రీ లింగిశెట్టి సుబ్బారావు, సన్స్ పెట్రోల్ బంక్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో ఇంధన నిల్వలు, సరఫరా విధానం, ధరల ప్రదర్శన, కొలతల సరిగ్గా ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ కృత్రిమ కొరత సృష్టించకూడదని, ఇంధనాన్ని నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు నిరంతర సరఫరా అందించేలా బంక్ యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# వచ్చే ఏడాది దర్శకత్వం!

'గాయపడ్డ సింహం' చిత్రంలో తాను అతిథి పాత్రలో కనిపిస్తానని, హీరో తరుణ్‌భాస్కర్‌తో ఓ రొమాంటిక్ ట్రాక్ కూడా ఉంటుందని, వ్లాగర్‌గా తన పాత్ర కావాల్సినంత వినోదాన్ని పంచుతుందని చెప్పింది ఫరియా అబ్దుల్లా. తరుణ్‌భాస్కర్ కథానాయకుడిగా కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన 'గాయపడ్డ సింహం' చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా సోమవారం ఫరియా అబ్దుల్లా విలేకరులతో సినిమా విశేషాలను పంచుకుంది. తన పాత్ర పేరు శాలిని అని, ఆద్యంతం వినోదప్రధానంగా సాగుతుందని తెలిపింది. తరుణ్‌భాస్కర్ కామెడీ టైమింగ్ అద్భుతమని, ఆయన చిన్న ఎక్స్‌ప్రెషన్ కూడా నవ్వు తెప్పిస్తుందని, తమ మధ్య వచ్చే సన్నివేశాలు హిలేరియస్‌గా ఉంటాయని ఫరియా అబ్దులా పేర్కొన్నది. దర్శకత్వం చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని, ప్రస్తుతం కొన్ని కథల్ని సిద్ధం చేసే పనిలో బిజీగా ఉన్నానని, వచ్చే ఏడాది తప్పకుండా సినిమా డైరెక్షన్ చేస్తానని చెప్పింది. తదుపరి సినిమా వివరాలు తెలియజేస్తూ 'ప్రస్తుతం 'భగవంతుడు' 'సిగ్మా' చిత్రాల్లో నటిస్తున్నా. మరో రెండు సినిమాలు త్వరలో ప్రారంభమవుతాయి. సత్యదేవ్‌తో ఓ సినిమా ఉంటుంది' అని చెప్పింది.



# కన్నీళ్లను ఆపుకోలేకపోయా!

దక్షిణాదిలో తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న సాయిపల్లవి 'ఏక్ దిన్' చిత్రంతో హిందీ చిత్రసీమలోకి అరంగేట్రం చేస్తున్నది. అమీర్‌ఖాన్ కుమారుడు జునైద్‌ఖాన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి సునీల్ పాండే దర్శకుడు. అమీర్‌ఖాన్ నిర్మాణ భాగస్వామి. మే 1న సినిమా విడుదల కానున్నది. ఈ సినిమా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సాయిపల్లవి భావోద్వేగభరితంగా మాట్లాడింది. తాను ఇప్పటివరకు ఏం సాధించానో తెలియదని, అయితే వివిధ భాషల్లో గొప్ప ప్రతిభావంతులతో కలిసి పనిచేశాననే సంతృప్తి మాత్రం మిగిలిందని చెప్పింది. హిందీ ప్రేక్షకులు తనను ఎలా స్వీకరిస్తారోనని కాస్త ఆందోళనగా ఉందని సాయిపల్లవి తెలిపింది. 'ఈ సినిమా చూసి కన్నీళ్లను ఆపుకోలేకపోయా. చుట్టూ లైట్స్ లేకుండా ఉంటే ఏడుపు ఆగేది కాదు. అమీర్‌ఖాన్‌లా అందరి ముందు ఎమోషనల్ అవ్వాలంటే చాలా ధైర్యం కావాలి. నేను మాత్రం భావోద్వేగాలను చాలా వరకు కంట్రోల్ చేసుకున్నా. 'ఏక్ దిన్' హృద్యమైన ప్రేమకథ. బాలీవుడ్‌లో నాకు శుభారంభాన్నిస్తుందనే నమ్మకం ఉంది' అని చెప్పింది. ఈ సినిమా 'ఒక రోజు' టైటిల్‌తో తెలుగులో విడుదలకానుంది.

# లాయర్ పాత్రలో



కాజల్ అగర్వాల్ లాయర్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'ది ఇండియా స్టోరీ'. చేతన్ డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాగర్ బి షిండే నిర్మిస్తున్నారు. జూలై 24న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. పంటసాగులో పురుగు మందుల వినియోగం, పెస్టిసైడ్స్ కంపెనీల కుంభకోణాల నేపథ్యంలో రైతు సమస్యల్ని, సమకాలీన అంశాల్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వ్యవస్థలోని అవినీతిపై పోరాడే న్యాయవాదిగా కాజల్ అగర్వాల్ కనిపించనుంది. రసాయనాల దుర్వినియోగం కేవలం పర్యావరణ సమస్య కాదని, అది మానవ సంక్షోభానికి దారితీస్తుందని, ఈ సినిమా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించబోతున్నామని నిర్మాత సాగర్ బి షిండే తెలిపారు. నిజాయితీగా చేసిన ప్రయత్నమిదని, సందేశంతో పాటు వినోదాత్మక అంశాలుంటాయని దర్శకుడు చేతన్ డీకే చెప్పారు. ఈ చిత్రంలో కథానాయకుడిగా శ్రేయస్ తల్పడే నటిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నది.

# పవర్‌ఫుల్ పోలీస్



హీరోయిన్ సంయుక్త ప్రధాన పాత్రలో కోల్ సిండికేట్ నేపథ్యం, నిజ జీవిత ఘటనల స్ఫూర్తితో రూపుదిద్దుకున్న యాక్షన్ సినిమా 'ది బ్లాక్ గోల్డ్'. కేవమ్‌సీ యోగేష్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రావు రమేశ్, మురళీ శర్మ, నాజర్, మనీష్ వాధ్వా, రాంకీ, రవీంద్ర విజయ్ ఇతర పాత్రల్లో నటించారు. మాగంటి పిక్చర్స్ సహకారంతో హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా నిర్మించిన ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. "తెలంగాణ-- మహారాష్ట్ర సరిహద్దులోని బొగ్గు గనుల నేపథ్యంతో సాగే కథే 'ది బ్లాక్ గోల్డ్'. సంయుక్త పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించారు. మంచిర్యాల, బెల్లంపల్లి, కాగజ్ నగర్, ఆదిలాబాద్ లొకేషన్స్‌తో పాటుగా, హైదరాబాద్‌లో వేసిన సెట్స్‌లో ఈ సినిమా చిత్రీకరించాం. ఈ మూవీ కోసం పదికిపైగా భారీ సెట్స్ వేశాం. 60కిపైగా వర్కింగ్ డేస్‌లో చిత్రీకరణను పూర్తి చేశాం. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేస్తాం" అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సహ నిర్మాత: సింధు మాగంటి, సంగీతం: సామ్ సీఎస్.

# ఈ వేసవిలో చలివేంద్రంలాంటి సినిమా

'గోదావరిలో పడితే బయటకు వచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ మా 'గోదారి గట్టుపైన' ప్రేమలో పడితే బయటకు రావడం కష్టం. అంతగా మీరు సినిమాను ఇష్టపడతారు. ఈ వేసవిలో ఈ సినిమా కూల్ వైబ్స్ ఇస్తుంది' అన్నారు చిత్ర కథానాయకుడు సుమంత్ ప్రభాస్. ఆయన హీరోగా సుభాష్‌చంద్ర దర్శకత్వంలో రూపొందిన 'గోదారి గట్టుపైన' చిత్రం మే 8న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి ప్రదీప్ కథానాయిక. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. రాజు అనే ఆటోడ్రైవర్, అతని ఆటోలో రోజూ ప్రయాణించే ఓ కాలేజీ అమ్మాయి మాయ మధ్య ప్రేమకథ, వారి ప్రయాణంలో ఎదురైన సవాళ్ల నేపథ్యంలో ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా సుమంత్ ప్రభాస్ మాట్లాడుతూ..తాను పుట్టి పెరిగింది తెలంగాణలో అయినా ఈ సినిమా కోసం కోనసీమ యాసను నేర్చుకున్నానని చెప్పారు. సహజత్వం కలబోసిన అందమైన గ్రామీణ ప్రేమకథగా మెప్పిస్తుందని అన్నారు. ఈ వేసవిలో చలివేంద్రంలాంటి సినిమా ఇదని, రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ చేశామని దర్శకుడు సుభాష్‌చంద్ర తెలిపారు. సినిమాలోని చివరి 40 నిమిషాలు భావోద్వేగభరితంగా సాగుతాయని నిర్మాత అభినవ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రబృందమంతా పాల్గొన్నారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,